RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :300 బుధవారం , ఫిబ్రవరి 25, 2026, పేజీలు -20 వెల :5/-

### చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న

## కేంద్ర మంత్రి బండి సంజయ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్, మీలో హిందూ రక్తం ప్రవహిస్తే, మీలో పౌరుషం ఉంటే ఎంఐఎంను వీడి కాషాయ జెండా పట్టుకోండి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం

- బండి సంజయ్

### ఎంతకాలం ఉంటానో

# తెలియదు..

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపం పై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా - మిగతా2లో

### భారత్‌ను అమెరికాకు

# అమ్మేశారు

## మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీ పడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్య క్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది.పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ - మిగతా2లో



### 5 నిముషాల ఆలస్యాన్ని

# పరిగణిస్తాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ - మిగతా2లో

### జిహెచ్ఎంసిలోనూ

# పాగా వేస్తాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ - మిగతా2లో

### నేటి నుంచి ఇంటర్

# పరీక్షలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల - మిగతా2లో

### మావోయిస్ట్ పార్టీకి

# భారీ దెబ్బ




### ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్

# నిరసనలు

### యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ - మిగతా2లో





### రెండేళ్లుగా దేవాదుల నుంచి


## ఒక్క ఎకరా పారలేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు -మిగతా2లో

## హైదరాబాద్ సైబర్ క్రైమ్

## పోలీసుల ఆపరేషన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు -మిగతా12లో



### కోటి ఎస్‌బిఐ ఎటిఎం

## కాల్పుల ఘటన

**నిందితులను వేటాడి పట్టుకున్న బృందాలు**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు -మిగతా12లో

### మీ అరచాకాలను ఇక

## సహించేది లేదు

**బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటు న్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము -మిగతా2లో

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

-మొదటిపేజీ తరువాయి

నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకు న్నారంటూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోడలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి

బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416,8069391416 నెంబర్లను అందుబాటు లోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

# ఎంతకాలం ఉంటానో తెలియదు

-మొదటిపేజీ తరువాయి

ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వం పై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది. తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడం తో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జర్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# మావోయిస్టు పార్టీకి భారీ దెబ్బ

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరు నాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

-మొదటిపేజీ తరువాయి

యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతి యుతంగా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ- ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకారా పారలేదు

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేవాదుల ప్రాజెక్ట్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, 10 శాతం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని.. త్వరలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పేదల కోసం కేసీఆర్ హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం రేవంత్ రెడ్డిదని.. పేదల కోసం పనిచేసే ఆలోచన కేసీఆర్‌ది అని ఆరోపించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# భిక్కనూరు గ్రామస్తులకు మరో "పరిశ్రమ" గండం



- అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న నిరసనలు!
- నో అబ్జెక్షన్ పత్రం కీలక పాత్ర పోషించిందా?

భిక్కనూరు ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)


భిక్కనూరు మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు కాబోతున్న "జెన్ అబ్సార్ష్షన్" పరిశ్రమకు అనుమతులు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే,ఈ అనుమతుల ప్రక్రియ వెనుక పెద్ద ఎత్తున గోప్యత పాటించారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలో పాలకవర్గం(సర్పంచ్,వార్డు సభ్యులు) లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని, అధికారులు జారీ చేసిన "నో అబ్జెక్షన్ సర్టిఫికేట్"ఇప్పుడు ఈ వివాదానికి కేంద్రబిందువైంది.ఆ పత్రం ఇవ్వడం అలాగే అనుమతుల ప్రక్రియలో ఈ పత్రం కీలక పాత్ర పోషించి నట్టు తెలుస్తుంది.మిగతా శాఖలలో కూడా నో అబ్జెక్షన్ పత్రం రావడానికి కూడా గ్రామ పంచాయతీ వారు ఇచ్చిన నో అబ్జెక్షన్ ప్రామాణికం అయ్యింది అని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజాభిప్రాయం ఏది? అధికారుల అత్యుత్సాహం ఎవరి కోసం?**

సాధారణంగా ఏదైనా పరిశ్రమ ఏర్పాటు చేసే ముందు స్థానిక గ్రామసభ నిర్వహించి,ప్రజల అభిప్రాయాలను తీసుకోవడం నిబంధన. కానీ భిక్కనూరు విషయంలో ఈ నిబంధన తుంగలో తొక్కినట్లు కనిపిస్తోంది.అప్పటి పరిస్థితిలో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతుండటంతో, స్థానిక ప్రజల గొంతు వినిపించే అవకాశం లేకుండా పోయింది. ఈ అవకాశాన్ని వాడుకున్న పరిశ్రమ యాజమాన్యం, ఉన్నతాధికారుల మీద ఒత్తిడి తెచ్చి ""నో అబ్జెక్షన్""పత్రాన్ని సంపాదించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**కీలకంగా మారిన ఆ "ఒక్క పత్రం"**

పరిశ్రమ ఏర్పాటుకు కావాల్సిన వివిధ అనుమతులలో ఈ ఎన్,ఓ,సి అత్యంత కీలకం. స్థానికంగా ఎటువంటి అభ్యంతరాలు లేవని అధికారులు ధృవీకరించడంతో, కాలుష్య నియంత్రణ మండలి వంటి ఇతర శాఖల నుండి



THE
GRAM PANCHAYATH - BHIKNOOR
Mandal : Bhiknoor, Dist : Kamareddy - 503101 (T.S.)
గ్రామ పంచాయతీ కార్యాలయము - భిక్కనూర్
మం॥ భిక్కనూర్, జి॥ కామారెడ్డి - 503101 (తెలంగాణ)

Date : 24/07/2025

**No Objection Certificate**

It is hereby Certified that, as per request of the Zen Adsorptoins Pvt Ltd. Rep by Sri Shantanu Subhash Savrekar the Gram Panchayat Bhiknoor has No Objection to the establishment of a Mechanical fabrication unit and R&D for Development of process and design of equipment and testing in the survey number 543/5, 543/a, 543/ఈ/1, 543/ఈ/A extent 4 Acre 22 Guntas under the jurisdiction of Bhiknoor Gram Panchayat with subject to condition of fulfillment of Building Rules under Telangana Panchayath Raj Act 2018.

Panchayath Secretary
Grama Panchayath,Bhiknoor
Mandal: Bhiknoor.


Special Officer
Grama Panchayath,Bhiknoor
Mandal: Bhiknoor.

అనుమతులు రావడం కేవలం లాంఛనంగా మారినట్టు తెలుస్తుంది. నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు స్పష్టంగా తెలుస్తుంది. ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నా, కనీసం పరిసర ప్రాంత వాసుల అభిప్రాయం తీసుకోలేదు కదా గ్రామ ప్రజలకు తెలియకపోవడం కొసమెరుపు. ఒక అధికారిని సంప్రదించగా తీవ్ర ఒత్తిళ్లు వస్తేనే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు, ఏది ఏమైనా ప్రజా ప్రయోజనాల కంటే పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలకే అధికారులు మొగ్గు చూపారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రజల ఆవేదన: అధికారుల తప్పిదం.. గ్రామానికి ఉరి!**

ఇప్పటికే మండలంలో ఉన్న పరిశ్రమ వల్ల కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు మళ్లీ కొత్తగా మరో పరిశ్రమను తీసుకురావడం తమను ఉరి తీయడమేనని భిక్కనూరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల చిన్న పొరపాటు లేదా స్వార్థం భవిష్యత్తులో గ్రామాన్ని కాలుష్య కోరల్లోకి నెట్టే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. "ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదు.అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం." – స్థానిక గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఆ నో అబ్జెక్షన్ పత్రం జారీ వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయాలని, దానిని రద్దు చేస్తూ ప్రకటన చేయాలి అని అలాగే ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాతే ముందుకు వెళ్లాలని భిక్కనూరు ప్రజలు కోరుతున్నారు.

# సమిష్టి సహకారంతో ఇంద్రేశంను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం





- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం, సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లొల్ల హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాల ప్రారంభం





ఇల్లంతకుంట ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం సీసీ కెమెరాలను ఎస్సై సిరిసిల్ల అశోక్, గ్రామ సర్పంచ్ మామిడి రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దేవాలయాల భద్రత కోసం కుల సంఘాల ఆధ్వర్యంలో ఉన్న ఆలయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇల్లంతకుంట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గౌడ కులస్తులకు తెలపగానే వెంటనే స్పందించి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ముత్యం ప్రశాంత్ తన సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు.గ్రామ సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ ముత్యం మల్లయ్య కుమారుడు ముత్యం ప్రశాంత్ తన సోదరుడు వెంకటేశం జ్ఞాపకార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మెచ్చుకోదగ్గ విషయమని అన్నారు. మిగతా కుల సంఘాల వారు కూడా ఇదే విధంగా ముందుకు రావాలని కోరారు. దాతలు ఎవరైతే ముందుకు వస్తారో వారికి గ్రామపంచాయతీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, క్యాషియర్ ముంజ భాస్కర్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు అంతటి బాలయ్య రాజయ్య, బండారి సత్తయ్య, మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, ముంజ భాస్కర్, బండారి శ్రీనివాస్, వార్డు సభ్యులు అంతటి శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అవమాన భారంతో మహిళా ఆత్మహత్య

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 24



ఆర్థిక ఒత్తిళ్లు, అప్పు ఇబ్బందులు ఒక కుటుంబంలో తీరని విషాదాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కనగాల అనూష కుటుంబం కొన్నేళ్ల క్రితం తెలంగాణ కు వలస వచ్చి నూకపెల్లి అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కుటుంబ అవసరాల కోసం విజయవాడ లోని కంకిపాడుకు చెందిన కొందరు వ్యక్తుల వద్ద అప్పుగా నగదు తీసుకుంది. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వారు ఈరోజు మృతురాలి ఇంటికి వచ్చి దౌర్జన్యం చేయగా అవమాన భారంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. మృతురాలికి భర్త,ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు



భిక్కనూరు ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు, ఈక్రమంలో మండలంలోని 7 ఉపకేంద్రాల నుండి గర్భిణీ స్త్రీలను వైద్య పరీక్షల కోసం ఆశా కార్యకర్తలు తీసుకువచ్చారు,డాక్టర్ దివ్య గర్భిణీ స్త్రీలకు ఎత్తు, బరువు,అధిక రక్తపోటు వివిధ పరీక్షలు నిర్వహించారు, డాక్టర్ దివ్య మాట్లాడుతు ఆహారంలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల లభించే ప్రయోజనాల గురించి తెలిపారు,ఈ క్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఎం,ఎల్,హెచ్,పి.ప్రశాంత్,హెల్త్ అసిస్టెంట్ హేమలత, మంజుల, శ్యామల, హెల్త్ సూపర్వైజర్స్ రాజమణి,సువర్ణ ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

# బోధన్ కానిస్టేబుల్ నరేందర్ ను అభినందించిన సి.పి. సాయి చైతన్య..

తెలంగాణ.పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్.. ఫిబ్రవరి 24..



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన నరేందర్. కానిస్టేబుల్ పోలీస్ స్పోర్ట్స్ లో బోధన్ లో విధులు నిర్వచినప్పుడు కూడా అయినా కంస్య పథకం పథకం సాధించి బోధన్ ఏసీపి గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు స్పోర్ట్స్ లో గెలిచిన వారందరికీ బోధనలో ఏసీపి గారు అభినందించారు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో నాలుగో పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో కానిస్టేబుల్ నరేందర్ విశేష ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం ధర్పల్లి పోలీస్ స్టేషన్లు విధులు నిర్వహిస్తున్న నరేందర్ 77 కిలోల విభాగంలో. ఒక కాంస్య పథకం మరియు జిమ్నాస్టిక్ లో రెండు కాశీ స్య పథకాలు సాధించారు ఈ సందర్భంగా సిపి సాయి చైతన్య ఆయనను అభినందిస్తు. ప్రశంస పత్రం అందజేశారు క్రీడల్లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ..

- సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్.



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో నీ ం స్వరన్ సింగ్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. విషయం స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కి తెలుపగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయినా 13,000 వేల రూపాయల చెక్కు బాధితునికి అందజేసిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ,సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఆరోగ్య భద్రతకు భరోసా నిస్తోందని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బొక్కల శ్రీను, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, రమేష్ ,శివ రాజ్ , ఎరుకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**– బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గోద పెద్దయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం బీఆర్ఎస్ నాయ కులు మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఉప్పల వెంకటేష్ 3 వేలు, బీఆర్ఎస్ నాయకులు 4 వేల రూపాయలు మొత్తం మృతుని కుటుంబానికి 7 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గుత్తి జంగయ్య, నాయకులు రాధ కిషన్ గౌడ్, గోకమళ్ళ రాజు, వార్డు సభ్యులు రమేష్, రామార్జున్, గ్రామస్తులు నాగేశ్వర్ గౌడ్, తాజుద్దీన్, గుత్తి కృష్ణయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**– బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని కొట్ర తండా లో మూడవత్ లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని కొట్ర తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అజిలాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ,గండికోట రాజు, ప్రశాంత్, హనుమంతు, హర్యా,రాజు, పాండు, శంకర్, సోమ్లా, శ్రీను, భాష, లకుపతి, లోక్య, మల్లేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మహిళా కాంగ్రెస్ నేతలకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి




కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి24(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రధానంగా బూతు స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడంతో పాటు 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ సీనియర్ మహిళా నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని మహిళా చర్చించడం జరిగింది. సమావేశంలో భాగంగా కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని రాబోయే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి దశాబ్దాలుగా కష్ట పడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతూ మహిళా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కరీంనగర్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీలో కూడా మహిళా కాంగ్రెస్‌లో కష్ట పడ్డ మహిళలకు అవకాశాలు దక్కే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాజుల సుకన్య గారు ,రాష్ట మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జ్యోతి రెడ్డి నగర అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ,కరీంనగర్ జిల్లా మహిళా బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ,కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ మహిళా అధ్యక్షులు,తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటన బాధ్యుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలి

**– యెంపెల్లి వీరాస్వామి తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు**

**– బోడ రామచంద్రం మండల ప్రధాన కార్యదర్శి**

మంగపేట,ఫిబ్రవరి,24(తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో ఆలయానికి వెళ్లిన చాకలి కులం వారిపై కుల వివక్షత తో రెండు నెలల పసికందును అగ్రకుల పెత్తం దారుడు శ్రీనివాస్ రెడ్డి కాలితో తన్ని హత్య చేసిన ఘటనకు బాధ్యుడైన అతని తో పాటు, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్ని రెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం. జరిగింది.ఈ ఘటనకు బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయని యెడల రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం



మంగపేట మండల నాయకులు కప్ప ముకుందాం, రవి, నానీ,కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, ఉపాధ్యక్షులు గోలి విజయ, శేకర్, గ్రామ నాయకులు సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డిఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

జిల్లాలో రేపటి నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు మరియు మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. పరీక్షల నిర్వహణ పై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లాలో పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 54 మంది చీఫ్ సూపరింటె ండెంట్లు, 22 మంది అదనపు సూపరింటెండెంట్లు, 54 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,762 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18,224 మంది విద్యార్థులు హాజరు కానుండగా, జిల్లాలో మొత్తం 35,986 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మార్చి 14 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,657 మంది విద్యార్థులు హాజరుకానున్నారనీ ,ఈ పరీక్షల కోసం 123 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను



తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేసామని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించామని, సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, డీఈవో వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, డిటిఓ కవిత, జడ్పీ సీఈవో, డిపిఓ జానకి రెడ్డి, డిఎంఎల్‌హెచ్ఓ వసంత్ రావు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనార్టీల కోసం నిర్మించిన షాది ఖానా నిర్లక్ష్యానికి నిదర్శనం

**– బాధ్యులు ఎవరు..?**

**– ప్రజాధనం పాడవుతున్నదేనా ప్రశ్న**

అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మండల కేంద్రంలో మైనార్టీ వర్గాల సామాజిక కార్యక్రమాలు, వివాహాలు మరియు సమావేశాల నిర్వహణ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన షాది ఖానాలు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితిలో కనిపిస్తోంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ భవనం ఇప్పుడు చెత్తాచెదారం, ముళ్లకంపలు, పెరిగిపోయిన పొదల మధ్య నిరుపయోగంగా మారి మైనార్టీ ప్రజల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది. మైనార్టీలకు ప్రత్యేకంగా ఒక వేదిక ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు నిధులు కేటాయించి ఈ షాది ఖానాలు ను నిర్మించాయి. అయితే ప్రస్తుతం దాని నిర్వహణ పూర్తిగా విస్మరించబడినట్లు కనిపిస్తోంది. భవనం పరిసరాలు శుభ్రపరచక పోవడం, సంరక్షణ లేకపోవడం వల్ల అక్కడికి వెళ్లేందుకు కూడా ప్రజలు వెనుకాడే పరిస్థితి నెలకొంది. “ఇది ఎవరి నిర్లక్ష్యం?” అనే ప్రశ్న స్థానికుల్లో తీవ్రంగా వినిపిస్తోంది. నిర్మాణం చేసిన ప్రభుత్వాల ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ, తరువాత నిర్వహణలో నిర్లక్ష్యం ఎందుకు చోటుచేసుకుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనం ఇలా పాడైపోవడం ప్రజాధనాన్ని అవహేళన చేసినట్టేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



సామాజిక అవసరాల కోసం ఉపయోగపడాల్సిన షాది ఖానాలు ప్రస్తుతం చెత్త నిల్వ కేంద్రంలా మారడం బాధాకరమని మైనార్టీ నాయకులు పేర్కొంటున్నారు. దీనికి బాధ్యులు ఎవరు? నిర్వహణ బాధ్యత ఎవరిది? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు మరియు మైనార్టీ పెద్దలు స్పందించి పరిసరాలను శుభ్రపరచి, అవసరమైన మరమ్మతులు చేపట్టి షాది ఖానాను తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల అవసరాల కోసం నిర్మించిన ఈ భవనం మళ్లీ సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా మారేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

## రజకుల ప్రాణానికి విలువ లేదా,కులం వివక్షత పై ఆగని దాడులు.

**– రెండు నెలల చిన్నారిని చిదిమేసిన వైనం**

**– న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘ నాయకుల డిమాండ్**

కోదాడ: ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )



పసిప్రాణాన్ని బలిగొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ రజక సంఘ నాయకులు గరిడేపల్లి రాము డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కొమురెల్లి అనే గ్రామంలో గణేష్ మౌనిక దంపతులకు జన్మించిన రెండు నెలల చిన్నారి అగ్రకుల నాయకుల ఆకృత్యాలకు బలి అయిన సంఘటన విషయం విధేయతమే. ఈ విషయంపై రజక సంఘం నాయకుడు రాము మాట్లాడుతూ. దళితురాలు ఒక జాతరలో దైవదర్శన కోసం వెళ్ళిన సందర్భంలో సంబంధిత వ్యక్తులపై దైవదర్శనం కల్పించకుండా రెండు నెలల చిన్నారితో వచ్చిన మహిళపై విచక్షణ రహితంగా దైవదర్శనానికి అనుమతించకుండా ఆమెపై దాడి చేశారు దైవ దర్శనానికి వెళ్లిన సదరు మహిళ కుటుంబంతో శ్రీనివాసరెడ్డి సతీష్ లు గుడి లోపలికి వెళ్లాలంటే రొక్కం చెల్లించాలని డిమాండ్ చేశారు. సదరు బాధిత మహిళ డబ్బులు ఎందుకు చెల్లించాలని దైవదర్శనానికి ఉచిత అనుమతి ఇవ్వాలని వారితో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి , సతీష్ రెడ్డి అను వ్యక్తులు వారినీ గుడి లోపలకి అనుమతించడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ సదరు మహిళా కుటుంబంపై బాగ్వాదానికి దిగారు ఈ నేపథ్యంలో ఇరు వర్గాలకు వాగ్వాదం చోటుచేసుకోవడంతో మహిళపై శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి అనుచరులతో దాడి చేశారు. కాగా మహిళా ఒడిలో ఉన్న రెండు నెలల చిన్నారి శ్రీనివాసరెడ్డి అతని అనుచరులతో చేసిన దాడిలో మృతి చెందింది. కాగా ఈ చిన్నారి మృతిపై తల్లిదండ్రులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు అగ్రవర్గ అహంకారంతో ఉన్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అగ్రకులవర్గ న్యాయాధితను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సదరు తల్లిదండ్రులు కోల్పోయిన పసిపాప ప్రాణాన్ని ఈ అగ్రకుల వర్గాలు తెచ్చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. కులవర్గాలను అడ్డం పెట్టుకొని రాజ్య పాలన సాగిస్తున్న వ్యక్తులను వెంటనే ప్రభుత్వ పరంగా శిక్షించి సదరు బాధిత కుటుంబం చిన్నారికి న్యాయం చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



- ఆడబిడ్డల కళ్యాణం తో తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం వెల్లు విరియాలి.
- ప్రజలు గత పాలకులను విస్మసించారు.
- అభివృద్ధిలో దేశం మెచ్చే స్థాయిలో తెలంగాణ.

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )

గత ప్రభుత్వ హయంలో పేద ప్రజలకు అన్యాయం జరి గితే ప్రజా ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి అండగానిలిచారనిపెద్దపల్లి, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున సుల్తానాబాద్ మున్సిపల్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు ₹99,11, 484 /- (తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల నాలుగువందల ఎనబై నాలుగు రూపాయలు) విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు పోతుందని గత పాలకులు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో 333 రేషన్ కార్డులను అందించామని 824 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని నూతనంగా నమోదైన వారు 34 52 కుటుంబాలు కాగా 47 64 నమోదయాయని తెలిపారు. మండలంలో కొత్తగా రేషన్ కార్డులు 22 152 అందించామన్నారు. పూర్తిగా కుటుంబ సభ్యుల సంఖ్య 63 836 ఉన్నారని తెలిపారు. మండలంలో ప్రతినెల 357 856 క్వింటాల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో హామీ ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామని అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తూ ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో ఉండి సుల్తానాబాద్ మండలాన్ని భ్రష్టు పట్టించిందని ఇక్కడ ఉన్న ప్రతి కార్యాలయాన్ని తరలించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన చరిత్ర గత పాలకులదని అన్నారు. . అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి 70% సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని హైదరాబాదు లో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ 26 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించింది అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 80% కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశారన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని మహిళలకు ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, రైతు బీమా, రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు తోపాటు ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో 21 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యే విధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులను విస్మరించి కాంగ్రెస్ ను ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తాసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- పీబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన - సీఎస్ కె.రామ కృష్ణ రావు

పెద్దపల్లి ,ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )

ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



- రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణ రావు.

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఫిబ్రవరి

ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు.మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు, కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రధమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత మెడికల్ పోలీస్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లతో వెళ్లి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు





కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి24(తెలంగాణ పత్రిక)

ఇటీవల నూతనంగా ఎన్నికైన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, కాంటెస్టెడ్ అభ్యర్థులతో వెళ్లి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ పూల మొక్కలను అందించారు. అనంతరం పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సిపితో రాజేందర్ రావు చర్చించారు.దరాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారని ఇంకా మరింత ప్రగతి పథంలో పరుగులు పెట్టేలా మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి రాజేందర్రావు తీసుకొచ్చారు. కరీంనగర్ జిల్లాలో శాంతిభద్రతలు బేష్ గా ఉన్నాయని సిపి గౌష్ ఆలం కృషి ఎంతో ఉందని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, కాంటెస్టెడ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ.

- సీతానగరం గ్రామ ఉప సర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య




మునగాల : ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య సూచించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతి కార్యదర్శి నవిత మూడో వార్డు మెంబర్ పుల్లూరు ఉపేందర్, సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు, పడిశాల ఉదయ్ విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు



సంగారెడ్డి ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్షల కేంద్రాల వద్దా 163 బి ఎం ఎస్ ఎల్ సెక్షన్ అమల్లో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ మంగళవారం తెలిపారు. పరీక్షల సమయంలో సమీప జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ప్రతి కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎగ్జామ్ సూపర్డెంట్ మినహా ఎవరు పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్ తీసుకురావద్దని సూచించారు. ఎవరు చెడు ప్రవర్తన అడ్డదారులు తొక్కిన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గంజి మార్కెట్ అభివృద్ధికి అండగా ఉంటాం

**- నూతన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు వర్తక సంఘం ఘన సన్మానం**



సదాశివపేట, ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణ సర్దార్ వల్లభాయ్ పటేల్ గంజి మార్కెట్ వర్తక సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ సత్యనారాయణకు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ రేణుక చిరుకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణను కూడా మార్కెట్ కమిటీ అసోసియేషన్ సన్మానించింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు మాట్లాడుతూ గంజి మార్కెట్‌లో వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలలో వర్తకుల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రమేష్, అధ్యక్షులు గుద్దేటి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నిజాంపురం అశోక్, సెక్రెటరీ వెన్ను ప్రమోద్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఓదెల రవీందర్, కోశాధికారి తాటికొండ వైద్యనాథ్ పాల్గొన్నారు. అలాగే కమిటీ మెంబర్లు మాలేశ్రీనివాస్, బెజగం ఆంజనేయులు, ఓం ప్రకాష్, అమ్రాది రాజప్ప, సత్యనారాయణ, తాటికొండ రాజయ్య, కాశీనాథు, బసెట్టి సిద్ధన్న, సాయిరాంతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొత్త లక్ష్మణ్, కొమ్ము రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జరిన దిమాస్టర్‌మైండ్స్ ఈ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




సదాశివపేట, ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని సోమవారం నాడు ది మాస్టర్‌మైండ్స్ ఈ-టెక్నో స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు మంగళవారంరోజున బసవసేవ సదన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సోమ వారం రోజున సాయంత్రం 6:00 గంటలకు ప్రారంభించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు, 26 వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్, 22 వ వార్డు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పిల్లల చేత భగవద్గీత శ్లోకాలు, దేశభక్తి గీతాలు, నాటికలు, విలేజ్ నకు సంబంధించిన లంబాడీ నృత్యాలు, ఫోక్ డాన్సులు వంటి కార్యక్రమాలతో విద్యార్థిని, విద్యార్థులు హోరెత్తిశించారు. ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు, ప్రజలు,నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందులకు స్కూల్ డైరెక్టర్ ఎం.నవనీత సంతోష్ గుప్త లు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియ జేశారు.

## శ్రీ శ్రీ శ్రీ 108శివయోగి శివచార్య మహాస్వామి జన్మదినోత్సవ పత్రికావిష్కరణ

సదాశివపేట,ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగేడుపల్లి గ్రామ శివారులో ఆహ్లాదకర వాతావరణంలో కొలువైన శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీశ్రీ గురుగంగాధర మహాస్వామి ఆశ్రమంలో మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివచార్య మహాస్వామి 31వ జన్మదినోత్సవ వేడుకల పత్రికా విష్కరణ ఘనంగా నిర్వహించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరము, చైత్ర శుద్ధ తదియ (మార్చి 22,ఆదివారం) సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా కరపత్రాలను మహాస్వామి స్వయంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, వీరశైవ సమాజ జిల్లా అధ్యక్షుడు ఇప్పుపల్లి నర్సింలు, వీరశైవ సమాజ సభ్యులు, సద్భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూమార్చి 22వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే పూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, శివయోగి శివచార్య మహాస్వామి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అనంతరం జన్మదినోత్సవ వేడుకల సవాస్థలానికి భూమి పూజకార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## మీ ఆలోచనే మీకు పెట్టుబడి గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి

పఠాన్చేరు నియోజకవర్గం ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక



ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు. దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తీ ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని, నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహరణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

## విద్యా విషయాల్లో రామంచ ప్రాథమిక పాఠశాల ఆదర్శనీయం







**- విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం అభినందనీయం**
**- దాతల దాతృత్వం ఎనలేనిది**
**- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంఈఓ తిరుపతి**

సిద్ధిపేట/చిన్నకోడూరు, ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రామంచ ప్రాథమిక పాఠశాల అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నదని చిన్నకోడూరు మండల విద్యాధికారి పాశికంటి తిరుపతి అన్నారు. మంగళవారం మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో దాత కొమ్ము ప్రశాంత్ అందించిన రూ.6500ల ఆర్థిక సహాయంతో సమకూర్చిన పాఠశాల క్యాలెండర్ ను, సర్పంచ్ భవాని నవీన్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వి. సురేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈవో తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామంచ పాఠశాలలో ప్రతి నెలా ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమం జరగడం, ఆ కార్యక్రమం విద్యార్థులకు ఉపయోగపడేది కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే వినూత్న తరహాలో వివిధ కార్యక్రమాలు ఈ పాఠశాలలో జరుగుతాయన్నారు. ఇప్పటివరకు తాను ఇలాంటి క్యాలెండర్ ను ఏ పాఠశాలలో చూడలేదన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలో బాగా రాణిస్తున్నారన్నారు. పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగినా తల్లిదండ్రుల భాగస్వామ్యం బాగుందన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరూ చదివేలా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. చదువు అన్నింటి కంటే ఎంతో విలువైనదని, పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకునేందుకు సహకరించాలన్నారు. దాతలు పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి చేయూత అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. సర్పంచ్ భవాని నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి తాను సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పావని తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు భారతమ్మ, సంతోష, కనకరాజు, దాత కొమ్ము ప్రశాంత్, ఉపాధ్యాయులు సునీత, ఆబేదాబేగం,నాగమణి, వరప్రసాద్, యాదయ్య, స్వరూప లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రీడాకారులకు ఘన సత్కారం

**- టెన్నిస్‌లో రాథోడ్ రమేష్ హ్యాట్రిక్ రజత పతకాలు**
**- పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మెదక్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన**
**- మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఫిబ్రవరి



సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా గత వారం రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మెదక్ జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి ఆరు రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటమి చెందిన క్రీడాకారులు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. జిల్లాకు పతకాలు తీసుకొచ్చిన క్రీడాకారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీల్లో రాథోడ్ రమేష్ టెన్నిస్ సింగిల్స్, టెన్నిస్ డబుల్స్ మరియు గ్రూప్ ఈవెంట్‌లలో పాల్గొని మూడు రజత పతకాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అలాగే మెదక్ జిల్లాకు చెందిన భవాని, వీణ, సుష్మ కబడ్డీ పోటీల్లో కీలక పాత్ర పోషించి తమ జట్టును మూడో స్థానానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి రంగనాథ్, ఆర్ఐలు శైలందర్, రామకృష్ణ, ఆర్ఎసై మహిపాల్. సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పెల్లి సత్యంబాబు మృతి బాధాకరం.

**- బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు**

అనంతగిరి : ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉప్పెల్లి సత్యం బాబు మృతి బాధాకరమని బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. సోమవారం అనంతగిరి మండల గ్రామంలోని ఉప్పెల్లి సత్యంబాబు పార్థిహదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్

-సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఫిబ్రవరి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సెక్షన్ 163 BNSS (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లా పరిధిలోని మొత్తం 28 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో 12,334 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పరీక్షలు తేది: 25-02-2026 నుండి 18-03-2026 వరకు, ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు 25-02-2026 నుండి 18-03-2026 వరకు,ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రావద్దని, కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణాకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.




# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఉప్పల్ కె కె ఆర్ గార్డెన్స్ లో లావణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించారు. డ్రాలో నిలిచిన స్వప్న సరళ మహాలక్ష్మి కి కుట్టు మిషన్లను రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాలు కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తుందన్నారు చిరు వ్యాపారులకు, మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందిస్తూ చేయూతనిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్టుగా గుర్తు చేశారు కార్యక్రమంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య సంధ్య టీచర్స్ వాణి మాధురి నవనీత లింగంపల్లి రామకృష్ణ భూసం రంగనాథ్ రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి, గోరిగే మహేష్ సురేష్, బాలరాజ్, అలుగుల అనిల్, అల్వాల్ భాస్కర్, ప్రేమ్,పూజారి హనుమంతు మా శెట్టి రాఘవేంద్ర తుమ్మల రాజేందర్ రెడ్డి శ్రీనివాస్, మోహన్ నాయక్, ప్రశాంత్ రెడ్డి, బచ్చా రాము, రంగుల శేఖర్, శశికాంత్ రెడ్డి, వంశీ గౌడ్, ఇతరులు పాల్గొన్నారు.



# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది






- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- టీడబ్ల్యూజేఎఫ్ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

హుజురాబాద్ ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు భాధ్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ని ఫెడరేషన్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టిడబ్ల్యూజెఎఫ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పిఎస్ రవీంద్ర, జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 24, తెలంగాణ పత్రిక

ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని, ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు ఉన్నారు.



# ‘ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ‘

సదాశివనగర్, ఫిబ్రవరి24(తెలంగాణ పత్రిక):

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో గ్రామాల్లోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందుతున్నాయని సదాశివనగర్ మండలం ఉత్తనూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం గ్రామానికి గ్రామానికి చెందిన పలువురు బాధితులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే బాధితులు వెంటనే సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య,మాజీ విండో చైర్మన్ ప్రభాకర్ రావు,గణేష్,లక్ష్మణరావు, భూంరావు,సాయిలు,వీరేశం తదితరులు ఉన్నారు.



## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



ముధోల్: 24 ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం ఇటీవలే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి శిక్షణ తరగతులు నిర్వహిం చారు. మండల కేంద్రంతో పాటు రాంటెక్, మచ్కల్, ముద్గల్, తరోడ, చించాల, వెంకటాపూర్, విట్టోలి గ్రామాల వార్డు సభ్యులకు గ్రామా భివృద్ధి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు స్థానిక సంస్థల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై తెలియజేశా రు. గ్రామ అభివృద్ధిలో సమర్థవం తంగా నిర్వహించేందుకు శిక్షణ నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీతోపాటు ఆయా గ్రామాల పంచాయ తీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటను పరిశీలించిన దావ వసంత సురేష్




సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 24

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షాలకు నేలకొరిగిన మొక్కజొన్న పంటను రైతులు,నాయకులతో కలిసి పరిశీలించిన జిల్లా మాజీ తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ప్రభుత్వం నష్టపోయిన పంటను అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతులకు అందించాల న్నారు. కెసిఆర్ హయాంలో పది సంవత్సరాల కాలంలో వ్యవసాయాన్ని పండుగల చేస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి రైతులకు వెన్నుపోటు పొడుస్తున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు బిఆర్ఎస్ నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి 22వ వార్డు కాలనీ లో వరద ప్రవాహం.

- పరిశీలించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ



కోదాడ : ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ 22 వార్డు లో సోమ వారం రాత్రి కురిసిన భారీ వర్షపు ధాటికి జలమయమైన వీధులను కోదాడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ కలిసి పరిశీలించారు. వరద నీరు జన నివాసాల్లోకి రాకుండా స్థానికులతో నివారణ చర్యలపై చర్చించారు. ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ దృషికి వరద నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది వార్డుల్లో పర్యటించి వరద నివారణ చర్యలు ముమ్మరం చేయాలన్నారు. వార్డు ల్లో ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా సమస్యలు తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, రఘు తదితరులు స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 24



రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన తిమ్మాపూర్ మండలం లోని మహాత్మా నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ ఎం డి కాలనీలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థినులు గంధం రేణుక, శివాని, కీర్తన, కళ్యాణి, అంజలి, స్నేహ, నిర్విఘ్న. ఇటీవల గచ్చిబౌలి స్టేడియంలో నల్గొండ, మహబూబ్ నగర్‌లో జరిగిన కోకో, కబడ్డీ, బేస్ బాల్ క్రీడలలో ఈ పాఠశాల చరిత్రలోనే మొదటిసారిగా ఇంతమంది క్రీడాకారులు ఈ పాఠశాల నుండి పాల్గొనడం చాలా గర్వకారణం అని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులను, స్థానిక పిడి బన్సలాల్‌ను, ప్రధాన ఉపాధ్యాయులు షమీం నాజ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లు రేవా, లక్ష్మి, సంధ్య రాణి, గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ స్థాపన మండప నిర్మాణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు



సదాశివపేట,ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక)

జహీరాబాదుకు సమీపంలోని బర్దిపూర్ ఆశ్రమంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట నిమిత్తము నూతంగా నిర్మిస్తున్న మండప నిర్మాణానికి పూర్తిగా టేకు కట్టెను ఉపయోగించి అద్దాల మేడను నిర్మించుటకొరకు ఈ రోజు బర్దిపూర్ ఆశ్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు చేతుల మీదుగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత మహారాజ్, డా. సిద్దేశ్వర నందగిరి మహారాజ్‌ల సమక్షంలో మరియు వేదంపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ఇట్టి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అల్లాడి వీరేశం, నర్సింలు, మన్నె మల్లేశం మరియు పండితులు మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రాణరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాణరక్షణ పునరుద్ధరణ విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షత వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈ శిక్షణలో రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది నర్సులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, గుండె ఆగినప్పుడు లేదా శ్వాస నిలిచిపోయినప్పుడు వెంటనే స్పందించడం అత్యంత అవసరమని తెలిపారు.బాధితుడిని నేలపై పడుకోబెట్టి, ఛాతీ మధ్య భాగంలో నిమిషానికి 100 నుండి 120 సార్లు బలంగా నొక్కాలని, అనంతరం రెండు సార్లు నోటి ద్వారా శ్వాస అందించాలని వివరించారు. ఈ విధంగా చేయడం ద్వారా మెదడు మరియు గుండెకు రక్తప్రసరణ కొనసాగి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ వేణుమాధవ్‌తో పాటు బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం వైద్యాధికారులు, ఔషధ నిపుణులు, సహాయక నర్సు మిడ్వైఫులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ ఇంజనీర్స్‌లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు

- అమెరికా ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

హుజురాబాద్ ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)



అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట విద్యార్థులు మోషన్ డిటెక్టర్ అనేటువంటి పరికరాన్ని తయారుచేసి హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో చెల్పూర్ లో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ కాంపిటీషన్లో టి.సూర్య తేజ, 8 వ తరగతి, మరియు పి. శివరాం, 8వ తరగతి ప్రదర్శించినటువంటి మోషన్ డిటెక్టర్ ఆక్టివిటీ ద్వితీయ స్థానాన్ని సాధించింది.మండల విద్యాధికారి హుజురాబాద్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా కప్పు బహుకరించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్జీమ్ మాట్లాడుతూ మా విద్యార్థులు హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో ద్వితీయ స్థానాన్ని పొందడం చాలా సంతోషంగా ఉందని రానున్నటువంటి రోజుల్లో అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేకమైనటు వంటి కార్యక్రమాలు చేసి విద్యార్థులను ఇలాగే ప్రోత్సహిస్తామని గెలుపొందిన టువంటి విద్యార్థులను అభినందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్ రామకృష్ణ, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి సన్నిధిలో మహా అన్నదానం

- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

కోదాడ : ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సుబ్బారావు, తూణం కృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్,జూకూరి విజయ ,అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు ,చందా నిర్మల, వివిఎన్ఎస్ కుమార్,అనిత, పవిత్ర, పెద్ది.శేషు వి. కృష్ణమూర్తి, పోతుగంటి శ్రీనివాసరావు, ప్రసాద్, ఆకుల పుల్లారావు, బిఎల్ఎన్‌రెడ్డి, మోహన్ రావు,విజయరెడ్డి,వెంకటేశ్వర్లు శిరీష ,సైదులు, సత్యనారాయణ, ఉప్పలవంచు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వర రావు, వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక



ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణ ఇతర అంశాల పై హైదరాబాద్ నుంచి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్ఎస్ సీ, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాలకు పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో తాగు నీరు, సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు.సమగ్ర శిక్ష, పీఎం శ్రీ కింద ఆయా జిల్లాలో ఎంపికన విద్యాలయాల్లో చేపట్టిన పనుల పురోగతి పై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనుల పురోగతి పై ఆరా తీశారు. స్థల సేకరణ ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థలాలు పరిశీలించామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మొత్తం రేపటి (బుధవారం) నుంచి మార్చి 16వ తేదీ 4046 వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 4060 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం కలిపి 8106 విద్యార్థులు 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి14వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 7,317మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, డీఐఈఓ శరత్ కుమార్, డీపీవో షరీఫుద్దిన్, డీటీఓలు లక్ష్మణ్, నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ రజిత, టీజీ ఈడబ్ల్యూఐడీసీ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, వేణు, ఆర్టీసీ, సెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం చుట్టమైందా? సిండికేట్ రాజ్యమైందా?

- పేదల జేబులు ఖాళీ చేస్తున్న అక్రమ మద్యం వ్యాపారం.
- అన్నపురెడ్డిపల్లిలో మద్యం మాఫియా కొత్త రూల్
- మధ్యాహ్నం షాపులు బంద్, బెల్టు షాపులకు బంగారు బాట

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక.




అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? లేక మద్యం సిండికేట్లే చట్టాన్ని నియంత్రిస్తున్నాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. మండలంలో లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాలు ప్రభుత్వ సమయాలకు విరుద్ధంగా మధ్యాహ్నం 1 గంట నుంచి 4 గంటల వరకు ఉద్దేశపూర్వకంగా మూసివేస్తుండటం వివాదాస్పదంగా మారింది.

**బెల్టు షాపుల కోసమే 'మూడు గంటల బ్రేక్'**

మండల కేంద్రం ఎర్రగుంటలో ఉన్న రెండు లైసెన్స్ మద్యం దుకాణాలు ప్రతిరోజూ మూడు గంటల పాటు బంద్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విరామం వెనుక అసలు లక్ష్యం బెల్టు షాపుల అమ్మకాలను పెంచడమేనని ప్రజలు చెబుతున్నారు. లైసెన్స్ షాపులు మూసివేయడంతో మందుబాబులు తప్పనిసరిగా అక్రమ బెల్టు షాపులకే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**స్టాక్ మళ్లింపు కృత్రిమ కొరత సృష్టి**

దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యం స్టాక్‌ను రహస్యంగా బెల్టు షాపులకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ షాపుల్లో దొరకని బ్రాండ్లు బెల్టు షాపుల్లో అందుబాటులో ఉండటం అనుమానాలకు తావిస్తోంది. దీంతో ఒక్కో సీసాపై రూ.40 నుంచి రూ.60 వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు.

**500 పైగా అక్రమ బెల్టు షాపులు**

మండలంలో కేవలం రెండు లైసెన్స్ దుకాణాలే ఉన్నప్పటికీ, వాటికి అనుబంధంగా సుమారు 500కు పైగా బెల్టు షాపులు నడుస్తున్నాయని సమాచారం. గల్లీ నుంచి మారుమూల గ్రామాల వరకు అక్రమ విక్రయాలు విస్తరించాయి. చట్టపరంగా నాన్-బెయిలబుల్ నేరమైనప్పటికీ, ఇక్కడ మాత్రం బెల్టు షాపులు కుటీర పరిశ్రమలా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

**అధికారుల మౌనం వెనుక మర్మం?**

ఇంత పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారం సాగుతున్నా ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం అనుమానాలకు దారితీస్తోంది. తనిఖీలు కేవలం మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వం జోక్యం అవసరం**

పేద కూలీలు కష్టపడి సంపాదించిన డబ్బు అక్రమ మద్యం దందాలో పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించి బెల్టు షాపులను మూసివేయాలని, అక్రమ సరఫరా చేస్తున్న లైసెన్స్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాజాపురంలో గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.రాజపురం గ్రామానికి చెందిన శనిగరపు పుల్లయ్య మృతదేహం పొలం వద్ద అనుమానాస్పద స్థితిలో పడి ఉంది. ఉపాధి హామీ పనికి వెళ్లిన ఆయన, తిరిగి రాకపోవడంతో వెతకగా మృతదేహం లభ్యమైందని గ్రామస్థులు ఘటన స్థలంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దగ్గరగా ఉండడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యారా? లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణం దర్యాప్తు ముమ్మరం చేసి బాధిత కుటుంబం కు ఆదుకోవాలని గ్రామస్థులు ఆరోపిస్తూ ఆవేదనవ్యక్తంచేస్తున్నారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం చేస్తేనే పూర్తి వివరాలు తెలుస్తాయని అధికారులు భావిస్తున్నారు..

# విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





భిక్కనూరు ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలో విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా వైభవాన్ని, సంస్కృతిని,సాహిత్య సంపదను విద్యార్థుల్లో పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని యాజమాన్యం సమర్థంగా నిర్వహించింది.పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ విద్యార్థుల సందడి, సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ పాతూరి విజయభాస్కర్ రెడ్డి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. తెలుగుతల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సభను ఆరంభించారు. విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష యొక్క చారిత్రక వైభవం, సాహిత్య సంపద, ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రాధాన్యం గురించి వివరించారు. మాతృభాషను ప్రేమించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని,విద్యార్థులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంప్రదాయ వేషధారణలతో వేదికపై అలరించారు.భారతీయ సంస్కృతి వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ "వైవిధ్యంలో ఏకత్వం" సందేశాన్ని చాటిచెప్పారు. రామాయణంలోని ముఖ్య ఘట్టాలను నృత్యరూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు,హనుమంతుడు వేషధారణలతో పాత్రలను ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు.ఈప్రదర్శనకు తల్లిదండ్రుల నుంచి ఘనమైన అభినందనలు లభించాయి. తెలుగు జానపద గీతాలు, సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థులు సభను రంజింపజేశారు. ప్రతి ప్రదర్శన తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. తెలుగుభాషా చరిత్ర, ప్రముఖ కవులు, పండితులు,వ్యాకరణ విశేషాలు, తెలుగు లిపి వికాసం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి కృషిని యాజమాన్యం ప్రశంసించింది. తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాషపై గౌరవం,అభిమానం మరింత పెరిగింది.మాతృభాష పరిరక్షణపై అవగాహన పెంపొందించబడింది. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వింధ్య,మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మమత, ఉమారాణి,భవిత,భారతి, మంజుల,నాగరాజు, నర్సింలు, పిఈటి, మధు, నాగరాజు,సౌజన్య,స్రవంతి, ప్రశాంతి, ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

# ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**

హుజురాబాద్ ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)



మంగళవారం రోజున ఇల్లంతకుంట మండలం ఇల్లంతకుంట, బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పురి రాము.మాట్లాడుతూ ఇల్లంతకుంటలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 350 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

# ప్రతి ఎన్ఎస్ఎస్ కార్యకర్త సామాజిక శాస్త్రవేత్తగా మారాలి

**- మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలి**

**- లింగంపల్లి దయానంద్ పిలుపు**

కొత్తగూడెం అర్బీ , ఫిబ్రవరి 24: (తెలంగాణా పత్రిక )



ప్రతి ఎన్ఎస్ఎస్ కార్యకర్త సామాజిక శాస్త్రవేత్తగా మారి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ పిలుపునిచ్చారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మోదుగుల గూడెంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా 6వ రోజు మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో "శాస్త్ర సాంకేతిక అంశాల్లో మన బాధ్యత మూఢనమ్మకాల నిర్మూలన" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లింగంపల్లి దయానంద్ సమాజంలో నెలకొని ఉన్న వివిధ రకాల మూఢనమ్మకాలపై ప్రయోగాత్మకంగా వివరణ ఇచ్చారు. ఇసుకలో మంటలు రగిలించడం, మరిగే నూనెలో నుంచి మిరప బజ్జీలు తీసివేయడం, రంగులు మాయం చేయడం వంటి అనేక ప్రయోగాలను ప్రదర్శిస్తూ వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను విద్యార్థులకు వివరించారు. మూఢనమ్మకాలు ఎలా మోసపూరితంగా ప్రజలను ప్రభావితం చేస్తున్నాయో స్పష్టంగా తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపని మంగపతి రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సాయిబాబా మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే విజ్ఞానం అవసరమని పేర్కొన్నారు. సైన్స్ మాత్రమే నిజానికి మార్గదర్శకమని, మనం వినియోగించే ప్రతి వస్తువు శాస్త్ర సాంకేతికత ఫలితమేనని తెలిపారు. గుడ్డిగా ఏదీ నమ్మకుండా, అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్, భద్రాద్రి జిల్లా కార్యదర్శి మోహన్ రావు మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల ప్రజలు ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయాన్ని ఎందుకు? ఏమిటి? ఎలా? అనే ప్రశ్నలతో పరిశీలించి, నిజానిజాలు తెలుసుకున్న తర్వాతే నమ్మాలని పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో సూడో సైన్స్ విస్తరిస్తోందని, అవగాహనలేని ప్రజలు మోసపోతున్నారని హెచ్చరించారు. సూడో సైన్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు డాక్టర్ శేఖర్, రామారావు, సరిత, ఈశ్వర్, కర్ణాకర్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి రాజు, మాదారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న వీర శైవ లింగాయత్ మహాసభలు

ముధోల్: 24ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని బస్వ గార్డెన్ లో ఈనెల 26 న జరిగే వీరశైవ లింగాయత్ మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా వీరశైవ లింగయత్ అధ్యక్షులు బి. శంకర్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వీరశైవ లింగాయత్ మహా సభలకు ముఖ్య అతిథిగా డాక్టర్ సరస్వతి ఆనంద్ మహారాజ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరం సంఘటితంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో సత్పురుషులు రానున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కుల,మత, వేద వర్గాలు లేకుండా ఒక మంచి సమాజ నిర్మాణం కోసం చేస్తున్నట్టు తెలిపారు. 12వ శతాబ్దంలో సద్గురు మహాత్మ బసవేశ్వరులు కూడా ఈ మార్గాన్ని చూపించారు. దీంతో అందరు కలిసి స్వామీజీ మార్గంలో నడుస్తూ ఒక అద్భుతమైన సమాజాన్ని నిర్మించుకునే అందుకే ఈ సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్ పటేల్, ఉపాధ్యక్షులు పుట్నాల సాయినాథ్, జిల్లా ప్రధాన అధ్యక్షులు గణేష్ పటేల్, జిల్లా యువజన అధ్యక్షులు, కోశాధికారి గంగాధర్ పటేల్ (సుంకులి), జిల్లా కమిటీ సభ్యులు హనుమంతరావు పటేల్, గోవర్ధన్ పటేల్, రామ్ పటేల్, సోమనాథ్ పటేల్, శంకర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో రాజకీయ వేడిమి

**- మహమ్మద్ షబ్బీర్ అలీ పై విమర్శలు చేస్తే ఊరుకోమని ఎం,ఆర్పి,ఎస్ .హెచ్చరిక**



కామారెడ్డి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న మహమ్మద్ షబ్బీర్ అలీ పై విమర్శలు చేస్తే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిని గ్రామాల్లో తిరగనివ్వమని ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి శంకర్ హెచ్చరించారు. ఈరోజు కామారెడ్డి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొట్టి శంకర్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల పాటు పేద ప్రజలు రేషన్ కార్డుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డుల మంజూరు చేపట్టి, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం ద్వారా సంక్షేమ పాలనకు నాంది పలికారని అన్నారు. కామారెడ్డి నియోజక వర్గంలో దళిత వర్గాల అభివృద్ధికి మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రత్యేక కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దళితవాడల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆయన కీలక పాత్ర పోషించారని, పేదల సంక్షేమమే ఆయన లక్ష్యమని తెలిపారు. అయితే, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి వెంకట రమణారెడ్డి దళితవాడల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని శంకర్ విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేక షబ్బీర్ అలీపై అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి విమర్శలను సహించబోమని, అవసరమైతే ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, డప్పు రవి, రామగల్ల నాగరాజు, సునీల్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డిలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి.

# కాంట్రాక్ట్ కార్మికులను ఎస్పీడీసీఎల్ లో కలపాలి

**- సీఎండికి వినతి పత్రం అందించిన కార్మికులు**




ఆత్మకూరు, ఫిబ్రవరి 24: (తెలంగాణ పత్రిక):

ఎస్పీడీసీఎల్‌లో 2013 నుండి పనిచేస్తున్న 1607 మంది అండ్ మోడీ కాంట్రాక్ట్ కార్మికులను ఎస్పీడీసీఎల్‌లో క్రమబద్ధీకరించాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ కె. వరుణ్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు కార్మిక ప్రతినిధులు తెలిపారు. విద్యుత్ విభాగంలో 24 గంటల సేవలందిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో క్రమబద్ధీకరణ జరిగిందని, అదే విధంగా తమను కూడా ఎస్పీడీసీఎల్ పరిధిలో చేర్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరుణ్ రాజ్, లక్ష్మణ్, రాజు తదితరులు ఉన్నారు.

# కంచర్ల హిమాశ్రీకి ఘన సత్కారం

**- కొత్తగూడెం పట్టణ ఆటో వర్కర్స్ నాయకుల అభినందనలు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 24:( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన పంజాబ్ గడ్డ 18వ డివిజన్‌కు చెందిన కంచర్ల హిమాశ్రీను మంగళవారం ఘనంగా సత్కరించారు. మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమ్మలయ్య కుమార్తె అయిన హిమాశ్రీ ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో గెలు పొందిన సందర్భంగా కొత్తగూడెం పట్టణ ఆటో వర్కర్స్ నాయకులు మరియు పంజాబ్ గడ్డ మాతా శిశువు ఆసుపత్రి ఆటో వర్కర్ సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిమాశ్రీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఆమె ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, డివిజన్ అభివృద్ధికి శ్రమించాలని ఆకాంక్షించారు. యువ నాయకత్వం ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని తెలిపారు. హిమాశ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ నాయకులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంట్లం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

- గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు ఉచిత మందుల పంపిణీ

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెంట్లం గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కారం శివ ఆధ్వర్యంలో మంగళవారం ఈ శిబిరం జరిగింది. ప్రముఖ శ్రీ భవాని కంటి హాస్పిటల్ వైద్య బృందం శిబిరాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలు అందించింది. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు చూపు సమస్యలు, మసక చూపు, కంటి నొప్పులు తదితర సమస్యలను పరీక్షించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, కంటి శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి తదుపరి చికిత్స కోసం మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కారం శివ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు మరియు స్థానికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించారు. గ్రామ ప్రజలు శిబిరాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ కారం శివతో పాటు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి తైక్వాండోలో కందికట్కూర్ విద్యార్థినుల ప్రతిభ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో కందికట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు, కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన అండర్14 బాలికల తైక్వాండో పోటీలలో టేకు శ్రావణి ద్వితీయ స్థానం సాధించింది. తాళ్లపెల్లి అక్షిత, జంగిటి సాద్విక తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, గైడ్ ఉపాధ్యాయుడు పసుల బాలరాజు అభినందించారు. క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తే రాష్ట్ర స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు.

## పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం.

- తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు వైద్య సేవలు.
- ఈ కార్యక్రమంలో మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం



గోదావరిఖని ఫిబ్రవరి24,( తెలంగాణ పత్రిక ప్రతినిధి).

గోదావరిఖని ఎల్బీనగర్ లో మార్చి 1న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదినన్ని పురస్కరించుకొని ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా తో ఇబ్బంది పడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరం, వైద్యం మరియు మాజీ సైనిక ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు అయితే శివ మాజీ కార్పొరేటర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు రక్తదాతలు విద్యావంతులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చేపట్టిన అనేక రకాల కార్యక్రమాలలో దేశంలోనే గుర్తించబడిన వ్యక్తిగా అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు రక్తదాన కార్యక్రమాలు విద్య, వైద్య అభివృద్ధి కార్యక్రమాలు ఫౌండేషన్ ద్వారా అందరికీ అందజేయడం చాలా ఆనందదాయకంగా ఉందని ఐత శివ మాజీ కార్పొరేటర్ మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ -అభియాన్ 2026.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక



రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు మేడ్చల్-మల్కాజ్గిరి అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియాన్ 2026 వర్క్ షాప్ మంగళవారం నాడు ఉదయం 9:30 గంవల నుండి పద్మావతి ఫంక్షన్ హాల్ మల్కాజ్గిరి ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర డివిజన్ -ప్రశిక్షణ కమిటీ మెంబర్స్, తీగ విట్టల్ రావు ముదిరాజ్ దువల రమేశ్ మద్దెల పద్మ ఇతరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అత్యవసర సేవలకైనా నిత్యం ప్రజలకు అందుబాటులో జిల్లా ఆసుపత్రి



- కార్పొరేట్ దీటుగా క్రిటికల్ కేర్ సర్జరిలో ముందంజ
- ఎంతో మందికి ప్రాణాలు పోసిన అద్భుతమైన వైద్య బృందం
- 24/7 అత్యాధునిక వైద్య సేవలు
- ప్రవేయిట్ కి దీటుగా ఆదునూతన సదుపాయాలు
- నాడు అత్యధికముగా లాప్రోస్కోప్ సర్జరీలు
- నేడు బరువు తక్కువ గా ఉన్న కవలలకు అత్యుత్తమ చికిత్స

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )

ఆరోగ్యమే మహాభాగ్యము.మనిషికి ఏమిటి ఉన్నా , ఎన్ని ఉన్నా ఆరోగ్యముగా లేకపోతే ఎందుకు పనికిరాదు. ఆరోగ్యముగా ఉంటే అడివిలోనైనా బ్రతికేయగలడు . మనిషికే కాదు ప్రపంచములో ప్రతిజీవికి ఇదే సూత్రము జీవన మనుగడలో ముఖ్యమైనది . మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి . ఏ రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి . జబ్బు వచ్చిన వెంటనే తగిన చికిత్స తీసుకోవాలి . బ్రతికినన్నాళ్ళు హాయిగా ఆరోగ్యము గా బ్రతకాలన్నదే నిజమైన జీవన విధానము. పెద్దపల్లి జిల్లా లోని ప్రధాన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్, సూచన మేరకు వారి వైద్య బృందం ఎంతో మందికి ప్రమాదమని తెలిసి కూడా చికిత్స ను అందించి కొందరి కుటుంబాలల్లో వెలుగు నింపిన ఘనత వీరికే దక్కింది. పొద్దున్న లేవంగానే దేవుడిని మొక్కుతాం అదే హాస్పత్రి కి వెళ్తే వైద్యుడినే దేవుడి లా పూజిస్తాం. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగిన వైద్య సదుపాయాలు లేక ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. వైద్యం కోసం ప్రజలు భూములు, ఇల్లు, వాకిలి అమ్ముకుని మరింత నిరుపేదలుగా మారేవారు. ఇప్పుడు జిల్లా ప్రభుత్వ అస్పత్రి లో పురుడు పోసుకున్న తల్లుల నవ్వులతో, పసిపిల్లల కేరింతలతో కళకళలాడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వ వైద్యానికి జనాదరణ పెరుగుతుంది.



సర్కారు దవాఖానలు పేదలకు వరంగా మారాయి. అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రాగా, పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందుతున్నాయి.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మెరుగు పడుతున్నాయి. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకే ప్రైవేట్ ఆసుపత్రులకు పంపే స్థాయి నుంచి కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే చేసే అవయవాల మార్పిడి ఆపరేషన్‌లు కూడా ఫ్రీగా చేస్తున్నారు. జిల్లా ఆసుపత్రి ఇందుకు ఆదర్శంగా నిలుస్తోంది.రాష్ట్రంలోని సర్కార్ దవాఖానల్లో కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయి. గతంలో సంపన్నులకే అందే ఖరీదైన వైద్యం నేడు పేదల చెంతకు చేరింది ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఏ ఆపరేషన్లు అయినాను తెల్లరేషన్, ఆహార భద్రత, ఆరోగ్యశ్రీ కార్డులు ఉన్నా, లేకున్నా ఉచితంగా నిర్వహిస్తున్నారు.

ప్రవైట్ హాస్పిటల్ లో ప్రసవం ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం

నెలలు నిండకముందే కేవలంతక్కువ బరువుతో పుట్టిన శిశువుల ను దవాఖాన వైద్య బృందం ప్రాణాపాయ స్థితి నుంచి రక్షించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వైద్యబృందం మంగళవారం మీడియాకు వెల్లడించింది.పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళ ఈ నెల 6వ తేదిన ఒక ప్రవేయిట్ హాస్పిటల్ లో ప్రసవము చేయించుకుంది. ఈ మహిళకు నెలలు నిండక బరువుతక్కువగా ఉన్న కవల పిల్లలు జన్మించారు.నెలలు నిండక బరువుతక్కువ గా పుట్టడం వల్ల ఆ పిల్లలకు శ్వాసక్రియలో ఇబ్బంది ఏర్పడింది. ఊపిరితిత్తులు అభివృద్ధి చెందక పోవడం, చర్మ సమస్యలు ఉండటం, రోగ నిరోధక శక్తి పూర్తిగా లేకపోవడం వంటి సమస్యలను వైద్యులు గుర్తించారు. ఈ క్రమంలోనే వెంటనే శిశువులను ప్రత్యేక నవ జాత శిశు కేంద్రం కేర్ యూనిట్ కు తరలించి చికిత్స అందించారు. ఇన్వాసివ్ టిలేషన్, పాటు నాన్ ఇన్వాసివ్ వెంటిలేషన్ పై ఉంచి.కవలపిల్లలను వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణతో వైద్యం అందించి ప్రాణాలు నిలిపారు. ఇందుకోసం వైద్యులు19 రోజులుగా శ్రమించారు. అంకితభావం, నైపుణ్యం.శిశువుల ప్రాణాలను నిలిపి వారి కుటుంబంలో ఆనందం కలిగేలా చేశారు. పెద్దపల్లి మాతాశిశు హాస్పిటల్ లోని పిల్లల వైద్య నిపుణులు వాసు దేవ రెడ్డి డాక్టర్ రవీందర్, డాక్టర్ అనూష రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన డాక్టర్ మహేష్ వారి కి కవల పిల్లల తల్లి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు .పిల్లల వైద్యులను ,ఎస్ ఎన్ సీ యూ సిబ్బంది ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు

## మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై జిపిఓ, ఆర్.ఐ లకు అవగాహన కల్పించిన కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్

- మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి ,ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )



మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ మొబైల్ యాప్ వినియోగం పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిపిఓ, ఆర్.ఐ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రజలకు ఆదాయ ధృవీకరణ పత్రం యాప్ ద్వారా జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, త్వరలోనే ఈ యాప్ ద్వారా ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై గ్రామపంచాయతీ అధికారులు, ఆర్.ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయంలో మన లాగిన్ లోకి వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా డిస్పోస్ చేయాలన్నారు. అనంతరం మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై ఈ.డి.ఎం కవిత విస్తృతంగా శిక్షణ కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ సర్టిఫికేట్ ప్రదానోత్సవం

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఫిబ్రవరి 24




సంగారెడ్డి పట్టణం లోని స్థానిక బృశీదావన్ కాలనీ పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం ఇటీవల విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రవీణ్ ధూబే (ప్రాజెక్ట్ హెడ్డెక్కన్ టోల్వేస్ప్రైవేట్ లిమిటెడ్ ) నాగరాజు (కారిడార్ సేఫ్టీ మేనేజర్ డెక్కన్ టోల్వేస్ప్రైవేట్ లిమిటెడ్) సంపత్ (వైస్ ప్రెసిడెంట్, పిపల్ ట్రీ ఫౌండేషన్) సురేష్ రెడ్డి (ప్రాజెక్ట్ హెడ్ పిపల్ ట్రీ ఫౌండేషన్) నవీన్ గౌడ్ (సెంటర్ హెడ్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే శిక్షణార్థులకు సాంకేతిక మరియు ప్రాయోగిక నైపుణ్యాలను అందించిన ట్రైనర్లు ప్రశాంత్ మరియు హారిక కార్యక్రమంలో పాల్గొన్నారు అతిథులు విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో డెక్కన్ టోల్వేస్ప్రైవేట్ లిమిటెడ్ సెకురా గ్రూప్ మరియు పిపల్ ట్రీ ఫౌండేషన్ కలిసి ఈ శిక్షణా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా బ్యాచ్ త్వరలో ప్రారంభం కానుంది శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి మరియు భోజనం సదుపాయాలు కల్పించబడతాయి శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ నియామకాలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత: పదవ తరగతి ఉత్తీర్ణత ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆధార్ కార్డు ఎస్సెస్సీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో పిపల్ ట్రీ ఫౌండేషన్ బ్రుందావన్ కాలనీ సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు, సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9701994913 6309417288 8985621111.

## ఈ రోజు ఇందూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు..

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి.24..




బోధన్ పట్టణంలోని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు అర్రైవ్ అలీవ్ ప్రోగ్రాం పాఠశాలలో నిర్వహించడం జరిగింది. టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ట్రాక్ నిబంధనలు అందరు పాటించి రోడ్డు ప్రమాదాలు పిల్లల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియచెప్పాలని ఈ కార్యక్రమంలో ఇందురు ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కిషోర్ కుమార్. అవేర్నెస్ ప్రోగ్రాంకి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఆర్ ఐ వినోద్ ఎస్ఐ మహేష్ మరియు షీ టీం సిబ్బంది బోధన్ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు
- ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు
- ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి  జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


కొత్తగూడెం అర్బ్ ఫిబ్రవరి 24,(తెలంగాణా పత్రిక )



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షావ కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు.జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు . మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మిడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్,డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత,రవాణా శాఖ అధికారి,టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు
- ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు
- ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పదో తరగతి (ఎస్ ఎస్ సి) పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షావ కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా,  అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ  ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు . మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి ( ఎస్ ఎస్ సి) పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు . సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో,  విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మిడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్,డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత,రవాణా శాఖ అధికారి,టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22వ డివిజన్‌లో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్  కేటాయింపు

- మేయర్, కమిషనర్‌కు ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్ బండ రమణారెడ్డి



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్‌లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్‌కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి  ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగనిశ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్ , వంగల పవన్ ,పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్ , వేముల చంద్రశేఖర్ , వెంకటేష్ లతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

- బిజెపి నాయకుడు పాలెంకార్ సంతోష్

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 24( తెలంగాణ పత్రిక )



నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులకు బిజెపి నాయకుడు పాలెంకార్ సంతోష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరు కుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చివారి యొక్క కలలను నిజం చేయాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# సర్పంచ్ లు గ్రామాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలి.

- సర్పంచ్ ల శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న.
- ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణా రావు





పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లాకి సంబందించిన ఎలిగేడు, జూలపల్లి, ముత్తారం,అంతర్గం, రామగిరి మండలాల్లో పలు గ్రామాల నూతన సర్పంచుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ముఖ్యతిథిగా స్థానిక ఎమ్మెల్యే  చింతకుంట విజయరమణరావు పాల్గొని ఎన్నికైన సర్పంచ్లను ఉద్దేశించి ప్రసంగించి తదుపరి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాచన్న స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం బడంపేట గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత రాచన్న స్వామి,శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవమూల సందర్భంగా ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరపడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ ఇఓ ఆలయ సిబ్బంది వై నరోత్తం ని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువా పులమాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ శివకుమార్ చెంగల్ జైపాల్ ఆలయ మాజీ చెర్మెన్ శివరాజ్ స్వామి,శివమూర్తి స్వామీ మఠం సిద్దయ్య స్వామి ప్రతాప్ రెడ్డి ఆర్ వీరన్న సుధాకర్ విజయ్ కుమార్ ఆలయ ఇఓ శివ రుద్రప్ప,జి.బుజంగం రాంచంద్రప్ప,మితున్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## గనుల సర్వే మరియు మూసివేత గనుల పై భద్రత పర్యావరణ పరిరక్షణకై అవగాహన సదస్సు.

- విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుల జ్ఞాపకార్థం మౌనం పాటించిన అధికారులు.




గోదావరిఖని, ఫిబ్రవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఈరోజు స్థానిక ఇల్లంద్ క్లబ్ నందు బొగ్గు గనుల సర్వే మరియు మూసివేత (మూసివేత ప్రణాళిక) గనుల పై భద్రత మరియు పర్యావరణ పరిరక్షణకై బొగ్గు గనుల మైన్ సర్వేయింగ్ & అబాండన్మెంట్ మైన్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమం జిఎం డి. లలిత్ కుమార్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ . నాగేశ్వరరావు, డిఎంఎస్ , హైదరాబాద్ రీజియన్ –II, విశిష్ట అతిథిగా ఎ. శ్రీనివాస శర్మ, హెడ్ సర్వేయర్ గౌరవ అతిథిగా ఎన్. రాఘవేంద్రరావు,జి ఎం కార్పొరేట్ హాజరైనారు. మొదట సింగరేణిలో విధులు నిర్వహిస్తూ విలువైన ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల జ్ఞాపకార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణను నిర్ధారించడం బొగ్గు గనుల మైన్ సర్వేయింగ్ & అబాండన్మెంట్ మైన్ ప్లాన్ పై సమీక్షా బొగ్గు గనుల సర్వే మరియు మూసివేత గనులపై భద్రత, శాస్త్రీయమైన గని మూసివేత ప్రక్రియ పై అవగాహన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వచ్చిన వారి నుండి అభిప్రాయములు సలహాలు కోరడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆర్జీ రీజియన్, బెల్లంపల్లి రీజియన్, కొత్తగూడెం ఏరియాలా సర్వే అధికారులు మరియు యస్ ఓ టు జియం చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారులు, అన్ని గనుల ఏజెంట్లతో పాటు డిజియం సర్వే మరియు వివిధ ఏరియాలా సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించాలి

- పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలి
- మార్చ్ 5 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక )

పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసినందున పట్టణాలలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రతి వార్డు పరిధిలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్చ్ 5 నాటికి బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వచ్చే చెల్లిపులు లబ్ది దారుల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో పెట్టుబడి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎల్2 జాబితాలోని లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి లబ్ది దారులతోనీ 2 బి హెచ్ కో పతకం ఇండ్ల క్రింద నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడిఓ లు,ఏ. ఈ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి సంక్షేమం అందరికీ ఆదర్శం

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో సోమ భావన గౌడ్ తదితరులు చేరిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావన గౌడ్, తన అనుచరులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా నాచారంలోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. భావన గౌడ్ ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో భీమ్ మహేంద్ర, ఫిరోజ్ ఖాన్, శేషు కుమార్, గణేష్, వినయ్, రాహుల్,రమ్య, సురేష్, శ్రీధర్, మంజుల, మాలతి, శ్రీలత, సుశీల, స్వామి, శ్రీలేఖ, రవళి, రాజు, శోభ, శివ, కళ్యాణ్, సాయి, శ్రీనాథ్, వర్షిత, లక్ష్మి, లావణ్య, మేఘన, మమత, భవ్య, యాదమ్మ,, షబానా, విజయ, ఇందిరా, సంగీత, సౌజన్య, అనూష, సంధ్య, లక్ష్మీబాయి, నాచారం డివిజన్ అధ్యక్షులు ,బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి కృష్ణారెడ్డి హెచ్ ఆర్ మోహన్ రామ్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ మహేష్ యాదవ్,నూతలపాటి రాజు భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్ రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ్డి,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, వెంకటరెడ్డి, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, సంతోష్ రెడ్డి, పూర్ణచంద్రరావు, కే శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, కొంతమంది వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, అశోక్, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎం,డి నజీమ్, సిరాజు, ఉమా భారతమ్మ, లీల సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం, నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మెర ద్రోహులను భారత శిక్షాస్మృతిలో ఉన్న చట్టాలన్నీ పెట్టే శిక్షించాలి సిపిఐ జిల్లా కార్యదర్శి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)25/02/26

ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్ కులోన్మాద దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేసిన సిపిఐ అడ్డుకున్న పోలీసులు తీవ్ర తోపులాట ఉద్రేకత నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోజరిగిన దురదృష్టకర ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ తలపెట్టిన నిరసన కార్యక్రమం ఉద్రుత్యుత్తతకు దారితీసింది సిపిఐ జిల్లా కార్యాలయం నుండి కుల ఉన్మాద దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి అంబేద్కర్ చౌరస్తాలో దాన్ని తగలబెట్టే ప్రయత్నం సిపిఐ శ్రేణులు చేశారు పెద్ద ఎత్తున తోపులాట జరిగింది ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించిన సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుమ్మెర నిందితులను శిక్షించాలని బాధితులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు తదనంతరం నిరసన శిక్షణ శిబిరం లోకి వెళ్లి అక్కడ సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో కులం కంపు చెలరేగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకరికి మస్కా బన్నులో మతం కనిపిస్తుందని మరొకరికి రెండు నెలల పసిపాపలో కులం కనిపిస్తుందని మనుషులు ఎటువైపు వెళుతున్నారు అర్థం కావడం లేదన్నారు కారణాలు ఏవైనా జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరం దుర్మార్గంతో కూడిన ఒక తల్లి కడుపు కోత ఏ కవి ఏ నాయకుడు ఏ పార్టీ తీర్చలేనిది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంఘటనకు కారకులైన భారత శిక్షాస్మృతిలో ఉన్న చట్టాలన్నీ ఉపయోగించి వాళ్ళని కఠినంగా శిక్షించాలని సిపిఐ డిమాండ్ చేస్తుంద న్నారు గతంలో కారంచెడు కల్వకోలు సంఘటనలు కాలం మరువకముందే మరో దుర్మార్గమైనటువంటి సంఘటనలు మన ముందుకు వస్తున్నాయన్నారు మనుషుల్లో మానవత్వం నశించి మనిషికి మనిషికి మధ్య కులం మతం అనేటువంటి గీతలు గీసుకుని జీవిస్తున్న వ్యక్తులు సృష్టిస్తున్న ఇలాంటి అలజడులు సమాజాన్ని సిగ్గుతో తలవంచుకునేలా చేస్తున్నాయని ఇది భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఉండాలి అంటే దీనిపై సిటింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో ఏ ప్రమాదం జరగకుండా రక్షణ కల్పిస్తూ వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు నష్టపరిహారాన్ని తక్షణమే అందించాలని ఫయాజ్ డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు జరిగే న్యాయబద్ధమైన ప్రతి ఉద్యమంలో సిపిఐ తనవంతు పాత్ర పోషిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్ బి రవీందర్ తప్ప కిరణ్ కుమార్ మర్యాద వెంకటయ్య ప్రేమ్ కుమార్ మధు గౌడ్ గోపి చారి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు గుంటి అనూష సంఘం కృష్ణ బాల పీర్ గాలి అన్న హుస్సేన్ జ సింగోటి విజయ్ బి శివ శంకర్ బి కురుమయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటి ఎస్‌బిఐ ఎటిఎం కాల్పుల ఘటన

-మొదటిపేజీ తరువాయి

వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు

- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.
- ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24



కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎ(రియు ఎల్ యు అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్పీ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఎ(రియు ఎల్ యు–2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎరివ్యూ ఎల్యు క్యాంప్యాన్ –2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 3000 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుండి హాజరయ్యారు.ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ సిబ్బంది పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్'తో రోడ్డు ప్రమాదాల పై యుద్ధం

- రోడ్డు మీద ఒక చిన్న నిర్లక్ష్యం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/02/26




క్షణం అలసత్వం ఒక కుటుంబానికి జీవితాంతం మానని గాయంగా మారుతోంది. ఈ వాస్తవాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణరాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రెండవ దశ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. 'అరైవ్ అలైవ్' రెండవ దశ లో భాగంగా మూడవ రోజు లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్. గారి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై స్పష్టమైన మార్గనిర్దేశం అందిస్తున్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, హెల్మెట్ మరియు సీట్బెల్ట్ వినియోగం లోపించడం వంటి కారణాల వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా ఈ రోజు జమ్మిచేడు జమ్ములమ్మ జాతరను పురస్కరించుకొని జాతరకు వచ్చే తెలుగు రాష్ట్రాల వారితో పాటు కర్ణాటక భక్తులకు ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ రోడ్డు ప్రమాదాల పై అవగాహనా కల్పించారు. సురక్షిత ప్రయాణం కుటుంబాలకు ఎంత అవసరమో తెలియజేస్తూ ప్రమాద బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను ఉదాహరణలతో వివరించి, చిన్న జాగ్రత్తలు ఎంతటి ప్రాణనష్టాన్ని నివారించగలవో తెలియజేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహన దారులు సీట్బెల్ట్ వినియోగించాల్సిందిగా, మద్యం సేవించి వాహనం నడపరాదని, పరిమిత వేగాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పోలీసులు పేర్కొన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని అధికారులు స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ను పూర్తిగా అరికట్టాలని కూడా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, ఆటో మరియు కార్ డ్రైవర్లు, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.

# కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షులుగా బర్ల మధుకర్ ఉపాధ్యక్షులుగా కొర్ర రవి నాయక్

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24.



కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచ్ల ఫోరం కమిటీని వివిధ గ్రామాల సర్పంచులు ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు సర్పంచ్ మండల అధ్యక్షులుగా బర్ల మధుకర్ కోటగిరి, ఉపాధ్యక్షులుగా కొర్ర రవి నాయక్ దేవునిగుట్టతాండ,కార్యదర్శిగా షేక్ గౌస్ యాదగర్పూర్,క్యాషియర్ గా పుప్పాల చిన్న గంగారం కొత్తపల్లి,సలహాదారులుగా పడిగాల ఇరువంతరావు పటేల్ వెల్లంకి సీతాకుమారి రోట్టే పుష్పవతి మీనాబాయి లను ఎన్నుకున్నారు. ఈ మండల కమిటీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అధ్యక్షులు మధుకర్ మాట్లాడుతూ వివిధ గ్రామ సర్పంచులు నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులు ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ సహాయ సహకారాలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు అభివృద్ధి చేయుటకు వారి గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ సర్పంచ్ శారద రాజప్ప పటేల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ డిసిసి డెలిగేట్ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మండల నాయకులు ఖాదర్ సలీం తోట శ్రీకాంత్ మైనార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు సూర్యకాంత్ శంకర్ విఠల్ పటేల్ వెల్లంకి రంగబాబు చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, ఞూ=ూ, జుఞూ , ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి-సీఐ నవీన్

- రోడ్డు ప్రమాదాల పై వాహనాదారులకు "అరైవ్ - అలైవ్" అవేర్నెస్ ప్రోగ్రాం




కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఫిబ్రవరి 24)

కమలాపూర్ మండల కేంద్రంలోని కమలాపూర్ బస్టాండు ఆవరణలో వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు అలైవ్ – ఆరైవ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం రోజున కమలాపూర్ సీఐ నవీన్, ఎస్సైలు వి దిలీప్,ఏ మధు అవేర్నెస్ ప్రోగ్రాం ని కమలాపూర్ మండల ప్రజలకు వాహదారులకు ఏర్పాటు చేశారు. కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్ మాట్లాడుతూ రోడ్డు భద్రతలో పాటించాల్సినటువంటి విషయములు, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, ట్రాఫిక్ రూల్స్, ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు వాహన దారులకు తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని అయన అన్నారు. మద్యం తాగి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదల కు గురై తమ ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది మరియు కమలాపూర్ మండల ప్రజలు పాల్గొన్నారు.

# 6 ఫోక్స్ చట్టా ప్రకారం 20 సంవత్సరాలు కఠిన గార శిక్ష 5000 జరిమానా

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇల పాల్వంచ మండలం జగన్నాథ పురం గ్రామము కు చెందిన మైనర్ బాలిక తండ్రి తన ఫిర్యాదులో 2022 జూన్ 4 న పాల్వంచ రూరల్ పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తన మైనర్ కుమార్తె(17) పాల్వంచ లోని నేతాజీ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిందని, జూన్ 4 న సర్టిఫికెట్లు కాలేజీ నుండి తెచ్చుకుంటానని వెళ్ళిందని, కాలేజీ కి వెళ్ళి విచారించగా పాల్వంచ మండలం రంగాపురం నివాసి ఆటో డ్రైవర్ మాలోత్ దుర్గా ప్రసాద్ తో చనువు గా ఉంటుందని తన స్నేహితులు తెలిపారని సాయంత్రం వరకు చూసినా రానందున, పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ టి.సత్య నారాయణ దర్యాప్తులో మాలోత్ దుర్గాప్రసాద్ ఈ అత్యాచారానికి పాల్పడి నాడని విచారణలో తెలిసింది. అనంతరం దర్యాప్తు ఆధారంగా అప్పటి పాల్వంచ డిఎస్పి ఎన్ .వెంకటేశ్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టులో వాదోపవాదాలు విన్న అనంతరం మలోత్ దుర్గా ప్రసాద్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం స.2ూ లు కఠిన కారాగార శిక్ష ,రు.5000/– జరిమానా, సెక్షన్ భారత శిక్షా స్మృతి 366(ూ ) ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, రూ. 5000/– మొత్తం రూ.10,000/– చెల్లించని యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష , అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ నిర్వహించారు. లీగల్ సపోర్ట్ ఆఫీసర్ భరోసా సెంటర్ జి.శిరీష,కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య ,కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్ వీరభద్రం, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి పి.వేణు లు సహకరించారు.

# మన తుమ్మలపల్లె గ్రామంలో ఉచిత పశు వైద్య సేవలు




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/02/26

తుమ్మలపల్లి గ్రామ రైతు సోదరులకు పశు వైద్య సేవలు భవిష్య భారత్ సంస్థ వారి నుంచి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రవి నాయుడు మాట్లాడుతూ మన గ్రామంలో భవిష్య భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వు ల కు ఉచిత వైద్య సేవలు అందించిన వెటర్నరీ డాక్టర్ బృందం భవిష్య భారతి సంస్థ బృందం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మూగ జీవాలు కి నాటల మదులు దోమకాటు కి అని రోగాలకి నివారణ చర్యలు గ్రామంలో మూగజీవాలు పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతు లకు గ్రామ సర్పంచ్ తెలిపారు అలాగే డాక్టర్లు కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని రైతులకు సాకారం చేయాలనిగ్రామ సర్పంచ్ అదేచించారు. సన్మానం కార్యక్రమం సర్పంచ్ తనయుడు రవి నాయుడు కి వెటర్నరీ డాక్టర్ గారీ వారి బృందము చేశారు. అలాగే కొత్త గా వచ్చిన వెటర్నరీ డాక్టర్ గారీ కి సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ తనయుడు రవి నాయుడు సన్మానం చేయడం జరిగింది. భవిష్య భారతి సంస్థ వారి కి మరియు వెటర్నరీ డాక్టర్ గారీకి మన తుమలపల్లె గ్రామ రైతులుచాలా సంతోషం తో ఉధ్యపురావ్వకంగా ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ప్రజలు యూత్ రైతు సోదరులు భవిష్య భారత్ సంస్థ టిమ్ వెటర్నరీ డాక్టర్ గారీ బృందం పాల్గొనారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసిన వీణవంక పోలీసులు



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కొండపాక గ్రామ శివారులో మంగళవారం ఉదయం ఐదున్నర గంటలకు అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్లను, 1.డ్రైవర్ అయిన రాచర్ల సాగర్ గ్రామం కొండపాక, ఇట్టి ట్రాక్టర్ ఓనర్ మీరల హరీష్ గ్రామం కొండపాక లను, 2.డ్రైవర్ అయిన ఎల్కపల్లి రాకేష్ గ్రామం కొండపాక, ఇట్టి ట్రాక్టర్ ఓనర్ కోలుగురి బుజ్జమ్మ గ్రామం కొండపాక, 3.ట్రాక్టర్ ఓనర్ కోలుగురి రఘు గ్రామం కొండపాక లను పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్ లను సీజ్ చేయనైనదని, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## మర్రి సంతోష్ సేవలు అభినందనీయం.

- అంగన్వాడికి కుర్చీలు, న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



కోదాడ : ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక)

ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మర్రి సంతోష్ సేవా కార్యక్రమాలతో మరోసారి ముందుకు వచ్చారు. గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం తన సొంత ఖర్చులు రూ.10,000 తో 15 కుర్చీలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం న్యూట్రిషన్ కిట్లను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధి, గర్భిణీల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని మర్రి సంతోష్ తెలిపారు. అంగన్వాడి టీచర్ దేవేంద్ర, ఆయా రవణ మాట్లాడుతూ కేంద్రానికి అవసరమైన సదుపాయాలు కల్పించినందుకు మర్రి సంతోష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ యువకులు, మహిళలు ,సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధికి మర్రి సంతోష్ ఎల్లప్పుడూ ముందుండాలని వారు ఆకాంక్షించారు.గాదె రామారావు, ఉయ్యాల రాంప్రసాద్, గాదె మహేష్, పూలదాసు రామయ్య, ఐతనబోయిన సురేష్, కంటూ గోపి, కంటూ నరేష్,గాదె సైదులు, రెడ్డబోయిన వీరబాబు, గోవింద మహేష్ ,గాదె సైదిబాబు, పిట్టల హరీష్ ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



సంగారెడ్డి ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

తెలంగాణ ఉద్యమకారుల సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఉద్యమకారుల ఐక్యతను బలోపేతం చేయాలని లక్ష్యంతో జిల్లా స్థాయిలో ఉద్యమ ఐక్యవేదికగా సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బైండ్ల అశోక్ కుమార్ అధ్యక్షుడిగా, గౌతమ్ రెడ్డి, బి పవిత్ర రావు, నరసింహారెడ్డి ఉపాధ్యక్షులుగా, ఎం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, సూర్య కుమార్ గౌడ్ కోశాధికారిగా, నియమితులయ్యారు. ఉద్యమకారుల సంక్షేమం, సామాజిక న్యాయం ఉద్యమం విలువల పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

## రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ చైర్మన్కు స్వాగతం పలికిన కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ మంగళవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఇట్టి కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ, జయరాజ్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, బషీర్ ఆర్ఎల్సి, విజిలెన్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ మళ్ళీ సిఎం కావాలని ప్రజలు కోరుతుండ్రు

- బీరప్ప ఉత్సవాలకు కెసిఆర్ సహాయం అందించారు.
- బీరప్ప స్వామి దయతో ఊరంతా ఐక్యత తో ఉండాలి...
- చింతమడక బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక):



మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే పన్నీరు హరీష్ రావు తెలిపారు. సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్యే హరీష్ రావు మంగళవారం పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బీరప్ప స్వామి ని దర్శించుకున్నారు.. గ్రామంలో ఏర్పాటు చేసిన కథ లో పాల్గొని మాట్లాడారు.. కెసిఆర్ మీ అందరిని అడిగనట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడ అందించారన్నారు.. కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు.. బీరప్ప ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని గ్రామం.. ప్రజలు అందరు ఐక్యతతో ఉండాలని ఆకాంక్షించారు, నా వంతు సహాయంగా లక్ష రూపాయలు ఇచ్చానన్నారు. స్వామి దయతో అన్నింటా శుభం జరగలాన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 24



ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకుఘన సన్మానం

సంగారెడ్డి ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి మహాసంస్థాన్ ఆధ్వర్యంలో, మంగళవారం వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ కూనవనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ షఫీ అహ్మద్, 21 వాడు కౌన్సిలర్ తోపాజి వీణ హరీష్ లకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ వనిత, ఆర్యవైశు ్యల సహకారంతోనే ఈ స్థాయికి ఎదిగానని భవిష్యత్తులోనూ వారి సహకారం కోరుతున్నానని తెలిపారు. కౌన్సిలర్ వీణ విజయతో ను ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిది అని తెలిపారు. కూన సంతోష్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం మహా సంస్థాన్ వారు సహకారం అందించడం వల్లనే చైర్మన్ పదవి లభించిందని ఆయన వక్రీకరించారు. ఏది ఏం జరిగినా మాకు సాయం చేయడం అనేది ప్రతి సంఘాల వారు పూనుకున్నారు కాబట్టి సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ పదవికి అందరి సహకారం ఉందని సంగారెడ్డి ప్రజల పట్ల నమ్మకంతో ఉన్నానని వారు నన్ను గెలిపించుకున్నారని ఆయన తెలియజేశారు. సంగారెడ్డి పట్టణానికి సేవలను మరవకుండా చేయడమే మా యొక్క లక్షణం అని తెలిపారు. ప్రతి కౌన్సిలర్ కూడా వారి యొక్క వార్డులలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేస్తూ రోజు పరీక్షించుకొని మురికి చెత్త మరియు లేకుండా చూడాలని కున సంతోష్ తెలియజేశారు. కొన్ని విధులలో వార్డుల్లో అలాగే ఉంటున్నటువంటి చెత్తను ఎప్పుడు కూడా మర్చిపోరాదని కౌన్సిలర్లకు తెలియజేశారు. ఈ యొక్క సన్మానానికి ఆర్యవైశ్య సంఘం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సన్మానం చేయడం అనేది చాలా పెద్దదని అలాంటప్పుడు ఆర్యవైశ్యుల పాత్ర మరువలేమని తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుపాజీ అనంత కిషన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక



నాచారం డివిజన్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు. నాచారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసునూరి ప్రకాష్ రెడ్డి తన వంతు ప్రయత్నాన్ని ప్రారంభించారు. దోమల నివారణ కోసం సొంతంగా ఫాగింగ్ మిషన్ అందుబాటులోకి తెచ్చారు. ఫాగింగ్ మిషన్ వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు, పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాచారం డివిజన్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దోమల నివారణకు డివిజన్ లో ప్రతి బస్తీలో మరి కాలనీలలో ఫాగింగ్ చేపట్టాలని ఉప్పల్ నియోజవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రకాష్ రెడ్డి ని అభినందించారు ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి హెచ్ఆర్ మోహన్ రామ్ రెడ్డి అశ్వద్ధామ రెడ్డి వి వి రాజు రాజీ రెడ్డి ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ మహేష్ యాదవ్, నూతలపాటి రాజు భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, నెమలి సునీల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, పూర్ణచందర్ రావు, కే. శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎం.డి నజీమ్, సిరాజు, ఉమా , భారతమ్మ, లీల , సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 24( తెలంగాణ పత్రిక )



నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజామ్ అలీ ఆల్ ది బెస్ట్ చెప్పారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చివారి యొక్క కలలను నిజం చేయాలని వారు ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రులకు మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# వేములవాడ న్యాయవాదుల సంఘం చారిత్రాత్మక నిర్ణయం

- మహిళా న్యాయవాదులకు సంఘంలో నాలుగు పోస్టులు
- ఏకగ్రీవంగా తీర్మానించిన కార్యవర్గం
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక



మహిళా న్యాయవాదుల ప్రోత్సాహానికి వేములవాడ న్యాయవాదుల సంఘం కార్యవర్గ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. సంఘంలో మహిళా న్యాయ వాదులకు ప్రత్యేకంగా నాలుగు పదవులను కల్పిస్తూ కార్యవర్గంలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగిందని, ఈ నిర్ణయం మహిళా న్యాయవాదుల సాధికారతకు, వారి నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ న్యాయవృత్తిలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కీలక నిర్ణయం తీసుకున్నామని, మహిళా న్యాయవాదులకు సంఘంలో లైబ్రరీ, మహిళా ప్రతినిధి, సీనియర్ ఈసీ, జూనియర్ ఈసి మెంబర్లుగా ప్రత్యేక పోస్టులు కల్పించడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ నిర్ణయం ఇతర న్యాయవాదుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని, మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా సంఘ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళా న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సత్య నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కట్కం జనార్ధన్, జాయింట్ సెక్రటరీ సంపత్ గౌడ్, క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్, ట్రెజరర్ బొజ్జ మహేందర్, మహిళా ప్రతినిధి జక్కుల పద్మ, సీనియర్ కార్యవర్గ సభ్యులు తమ్మిరి అన్నపూర్ణ , గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, గంప రమేష్, జూనియర్ కార్యవర్గ సభ్యులు బూర సరిత లు పాల్గొన్నారు.

# ఇంటర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి“
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక :



రాష్ట్రంలో ఇంటర్,10వ తరగతి పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయండి. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి సీఎస్ రామకృష్ణారావురాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూనాణ్యమైన విద్యఅందించేందుకుఅధికారులు కృషి చేయాలని సి ఎస్ కృష్ణారావు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1544 మంది, వృత్తి విద్యా కోర్సుకు 298 మంది, 2వ సంవత్సరం లో 1586 మంది, వృత్తి విద్య కోర్సుకు 350 మంది మొత్తం 3778 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3544 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లుఅశోక్ కుమార్, విజయలక్ష్మీ, డీఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డిపిఓ శ్రీలత, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, ఎస్టీఓ జీవన్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

# పైలట్ ప్రాజెక్టుగా ఆత్మకూరులో సౌర విద్యుత్

- వంద సబ్సిడీతో ఉచిత సోలార్ ప్యానెల్లు

ఆత్మకూర్ ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రం జిల్లాలోని సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఆదర్శ గ్రామంగా నిలవనుంది. మంగళవారం ఆత్మకూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన నిర్వహించిన సోలార్ ప్యానెల్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) సిఎండి శ్రీ కె. వరుణ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఆత్మకూరు గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలోని 761 గృహ సముదాయాలకు 2 కిలోవాట్ చొప్పున, అలాగే 468 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 7.5 కిలోవాట్ చొప్పున సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మొత్తం ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో) సహకారంతో సుమారు రూ.48 కోట్ల వ్యయంతో 100 శాతం సబ్సిడీపై పూర్తిగా ఉచితంగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ప్రాజెక్టు అమలులో భాగంగా కొన్నిచోట్ల నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల కోసం అవసరమైన స్థలం, సౌకర్యాలు కల్పించడంలో ప్రజలు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సోలార్ ప్యానెల్‌ల ద్వారా పర్యావరణానికి ఎటువంటి హాని లేకుండా విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని, గృహాలు ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్‌కు కూడా చెల్లింపులు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకుని గ్రామాన్ని సౌర శక్తి కేంద్రంగా మార్చాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో హనుమకొండ సూపరింటెండింగ్ ఇంజనీర్ మధుసూదన్, సిఎండి కార్యాలయ డీఈ టెక్నికల్ భాస్కరాచారి, హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్, రెడ్కో జిఎం మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఏఈ టి. వెంకటేశ్వర్లు, దామెర, పరకాల ఏఈలు రమేష్, రాజు, సబ్ ఇంజనీర్లు చొక్కారావు, రాహుల్, విద్యుత్ సిబ్బంది దామోదర్, రవి, రాజేందర్, సంపత్, వరుణ్, రాజు, కిరణ్ పాల్గొన్నారు. గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఆత్మకూరును సౌర శక్తి గ్రామంగా తీర్చిదిద్దే ఈ భారీ ప్రాజెక్టు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలవనుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వీణవంక లో విచారణ చేపట్టిన సిఐడి అధికారులు..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో మంగళవారం సిఐడి అధికారులు విచారణ చేపట్టారు. ఇటీవల జరిగిన సమ్మక్క- సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పోలీసుల మధ్య జరిగిన వాగ్వివాదం,అరెస్టు తదితర అంశాలపై విచారణ చేపట్టారు.ఈ విచారణలో భాగంగా సమ్మక్క -సారలమ్మ గద్దెల సమీపాన ఇండ్ల యజమానులను, జాతరలో షాపులు ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారులను, గ్రామస్తులను సిఐడి అధికారులు విడివిడిగా విచారించారు. సిఐడి అధికారులు జాతర ప్రదేశాలను,జాతరలో జరిగిన సన్నివేశాలను వీడియోలలో పరిశీలించారు. ఈ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని సిఐడి డిఎస్పి రంగస్వామి తెలిపారు. ఈ విచారణ కార్యక్రమంలో సిఐడి బృందం అధికారులు, తహసిల్దార్ రాజమల్లు, ఎంపీడీవో శ్రీధర్, ఈవో రాజన్న,హుజురాబాద్ ఏసిపి మాధవి, సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ హైస్కూల్లో ఎగ్జామ్ పాడ్స్ ఇచ్చిన మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్



చేగుంట ఫిబ్రవరి 24 ( తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో ఈరోజు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో చిన్న సహాయంగా 85 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ ఇవ్వడం జరిగింది మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తన గ్రామంలో ప్రతిసారి హై స్కూల్లో ఎగ్జామ్స్ పాడ్స్ అందజేయడం మరియు ఈ సంవత్సరం.ఎస్ఎస్సి. పాస్ అయినవారికి 550 మార్కులు పైన వచ్చిన వాళ్లకు 2000 రూపాయలు బహుమతిగా ప్రకటించడం జరిగింది ఈ చిన్న సహాయం విద్యార్థులకు మంచిగా చదవడానికి ప్రోత్సాహం నా వంతు చిన్న సహాయం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రకటించాను. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కిషన్ సార్.విట్టల్ రెడ్డి. నర్సింలు. దామోదర్. గిరిధర్. శ్రీనివాస్.శంకర్.సలీం.రాములు.స్వప్న.సౌజన్య.వీణ. సంతోషిమాత. లక్ష్మణ్. బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ విద్యార్థులుఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలి...

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక :

25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని,తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థుల ందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## మహిళా న్యాయవాది పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి ..



తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్.బోధన్ మండలం ఫిబ్రవరి 24..

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ కోర్టులో పనిచేస్తున్న మహిళా న్యాయవాదిపై జరిగిన దాడి విషయం గురించి. హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బార్ కౌన్సిల్ మెంబర్ రామారావు గారిని బోధన్ కి పంపించి ఇక్కడ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మహిళా న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్య తీసుకుని వారిని అరెస్టు చేయాల ని లేనియెడల అడ్వకేట్ బార్ అసోసియేషన్ వారందరూ కలిసి మహిళా న్యాయ వాదికి న్యాయం జరిగేదాకా ఊరుకునేది లేదని న్యావదులు హెచ్చరించారు. తెలంగాణలో ఈ మహిళపై కాకుండా ఇతర ఏ మహిళ పైన కూడా ఇలా దాడి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని అన్నారు. ఇట్టి సమావేశంలో. రామారావు బార్ కౌన్సిల్ నెంబర్ తెలంగాణ. బి రాములు వార్ అసోసియేషన్ ప్రెసిడెంట్. వి ఆర్ దేశయ్ వైస్ ప్రెసిడెంట్. ఎస్ ఎస్ ఆర్ కోటేశ్వరరావు ట్రెజరీ టి నరసింహారెడ్డి పి సమ్మయ్య జి పోశెట్టి జి కళ్యాణి జి ధర్మయ్య బి రమేష్ డీఎస్ అనిల్ ఏ శ్రీనివాస్. ఏ అజయ్. స్టేట్ బార్ కౌన్సిల్ లీగల్ సెల్ కన్వీనర్ సాయి రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల ఆధ్వర్యంలో సమీక్ష



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల తో జిల్లా కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయబడినది.ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి పరీక్షించి అవగాహన కల్పించి డాక్టర్ గారి పర్యవేక్షణలో చెకప్ లు, ఐరన్ ఫోలిక్ మాత్రలను అందించవలసిందిగా సూచిస్తూ, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగునట్లు ప్రోత్సహించవలసిందిగా సూచించారు. ఆరోగ్య కేంద్ర పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ పోగ్రామ్ అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ మరియు ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కెరీర్ గైడ్ ఇన్ సెల్ ఆధ్వర్యంలో జాబు మేళా నిర్వహించ బడుతుందని కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ గంభీరావు పేట డిగ్రీ పూర్తి చేసుకున్నవారు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసు కోవాలని, తమ విద్యార్హతల కు సంబంధించిన సర్టిఫికెట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో 26-02-2026 గురువారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. 26 సంవత్సరాలు ఆలోపువారు అర్హులు మరిన్ని వివరాలకు కళాశాల కెరీర్ గైన సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ 9491598584, కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ 9704118815 సంప్రదించాలని తెలిపారు.

## ఆల్ ది బెస్ట్... చెప్పిన హరీష్ రావు

- ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు ..

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక):



రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సిద్దిపేట జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చివారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించిమ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.

# ఆత్మకూరులో “అరైవ్ అండ్ అలైవ్” రోడ్డు భద్రతా అవగాహన





- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షిత గమ్యం చేరండి
- ఈస్ట్ డోన్ డిసిపి అంకిత్ కుమార్

ఆత్మకూర్: ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంపొందించేందుకు “అరైవ్ అండ్ అలైవ్” రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ పరకాల సతీష్ బాబు, ఉన్నతాధికారి మనిషా నెహ్రా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత తమ ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఐదుగురికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ వాడకం వల్ల తల గాయాలు తగ్గి ప్రాణాలు రక్షించబడతాయని అధికారులు వివరించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుంచి గూడేపాడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలి, హెల్మెట్ ధరించాలి, సురక్షితంగా ప్రయాణించాలి అనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం కలిగిందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

# కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యల పై కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం

- ఏపీ మంత్రి సుభాష్ దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, తెలంగాణ పత్రిక



తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల కంచర రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద మంత్రి సుభాష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.“తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతపై విమర్శలు చేయడం తగదు“ అని పేర్కొన్నారు. తెలంగాణను ద్రోహించిన పార్టీలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, రాష్ట్ర గౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. కేసీఆర్ గురించి మాట్లాడే ముందు తన రాజకీయ స్థాయి తెలుసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి సుభాష్‌ను డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నానికి తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, రాకేష్ నాయక్, సాయికుమార్, రాకేష్ నాయక్, అభిరామ్, మహేష్, ఎండి అజ్జు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు పాటించాల్సిన సూచనలు

సంగారెడ్డి ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా పాటించాల్సిన చేయదగినవి, చేయకూడనివి క్రింది విధంగా ఉన్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**చేయదగినవి**

హాల్ టికెట్‌లో ముద్రించిన వివరాలను విద్యార్థులు జాగ్రత్తగా పరిశీలించాలి. ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వెంటనే తమ కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలి. ఆన్సర్ బుక్ పై ముద్రించిన సూచనలను పూర్తిగా చదవాలి. హాల్ టికెట్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ నంబర్, ఇన్విజిలేటర్ ఇచ్చే OMR బార్‌కోడ్ షీట్‌పై ఉన్న నంబర్‌తో సరిపోలాలి. సరైన OMR షీట్‌ను స్వీకరించడం విద్యార్థి బాధ్యత. తప్పు బార్‌కోడ్ షీట్‌ను జత చేస్తే ఫలితాల ప్రకటనలో లోపాలు తలెత్తే అవకాశం ఉంది. తల్లిదండ్రులు/విద్యార్థులు హాల్ టికెట్‌పై ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేసి పరీక్ష కేంద్రం లొకేషన్ , రూట్ వివరాలను కనీసం ఒక రోజు ముందుగా తెలుసుకోవాలి.

విద్యార్థులు హాల్ టికెట్‌ను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్/అసిస్టెంట్ సూపరింటెండెంట్/శాఖాధికారులు తనిఖీ చేసినప్పుడు చూపించాలి.సంబంధిత ఇన్విజిలేటర్ నుండి సరైన ప్రశ్నాపత్రాన్ని స్వీకరించాలి. అతి చిన్న సమాధానాల ప్రశ్నలకు ఒకేచోట, ప్రశ్నాపత్రంలో ఇచ్చిన క్రమానుసారం సమాధానాలు రాయాలి. పరీక్షా హాలులో నిశ్శబ్దాన్ని పాటించాలి.

**చేయకూడనివి**

అభ్యర్థులు ఆన్సర్ బుక్‌లో ఎక్కడా తమ పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్ రాయకూడదు. ఏ విధమైన వ్రాత/ముద్రిత పుస్తకాలు, చీట్స్ లేదా ఇతర వస్తువులు పరీక్షా హాలులోకి తీసుకురావడం, ప్రశ్నాపత్రం లేదా హాల్ టికెట్‌పై సమాధానాలు రాయడం,ఇతరుల నుండి నకలు చేయడం లాంటివి చేసినట్లయితే మాల్ ప్రాక్టీస్ ఆక్ట్ కింద బుక్ చేయడం జరుగుతుంది. సెల్‌ఫోన్‌లు లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు కలిగి ఉండరాదు. పై చర్యలకు పాల్పడిన విద్యార్థుల పై AP Public Elaminations Act No. 25 of 1997 ప్రకారం శిక్షార్హులవుతారు. కేటాయించిన పరీక్షా కేంద్రం కాకుండా వేరే కేంద్రంలో పరీక్ష రాస్తే, వారి ఫలితాలు రద్దు చేయబడతాయి. పరీక్షా హాలులో ఇతరుల నుండి పెన్, పెన్సిల్, ఇరేజర్ వంటి వస్తువులను తీసుకోవడం, మార్పిడి చేసుకోవడం నిషేధం. విద్యార్థులు ప్రశాంతంగా, నియమ నిబంధనలు పాటిస్తూ పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆకాంక్షించారు. పరీక్షల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకతకు సహకరించాలని కోరారు.

## సోంపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

- బోధన్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో...

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24.



పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో బోధన్ లయన్స్ ఇంటర్నేషనల్ రాకసిపేట వారి సహకారంతో కోటగిరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నార్ల శ్రీనివాసరావు గోగినేని హనుమంతరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 118 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 20 మందికి మోతి బిందు ఉన్నట్లుగా బోధన్ కంటి వైద్యులు సతీష్ కుమార్ గుర్తించారు.ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ నాయకుడు సంజయ్ పటేల్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినప్పుడు కంటి పరీక్షలను గ్రామస్తులంతా చేసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. బోధన్ రాకస్పేట్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దావకాన అందుబాటులో ఉండడంతో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేసుకుంటూ కంటి సమస్యలను తెలుసుకొవల న్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నార్ల శ్రీనివాసరావు కోశాధికారి గోగినేని హనుమంతరావు గ్రామ నాయకులు సంజయ్ పటేల్ ప్రశాంత్ అంకుష్ ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి పొంచిరామ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24,(తెలంగాణ పత్రిక)



జిల్లాలో జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులు, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, రూట్ అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష రోజున పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్నాపత్రాలు తరలించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు బయట క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ సంబంధిత వార్తలు ప్రసారమైతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఏమైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, పరీక్షా కేంద్రంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు కేటాయించిన ప్రకారంగా ప్రశ్నాపత్రాలు వెళ్లేలా అధికారులు పర్యవేక్షించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని, అభ్యర్థులను లోనికి అనుమతించ సమయంలో పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష సమయం ముగిసే వరకు విద్యార్థులను బయటకు అనుమతించకూడదని సూచించారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక :



గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొంచిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా వినియోగించాలన్నారు. సమర్పించిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వెళ్లి, అక్కడ దరఖాస్తు దారులు వివరాలు, పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఆదాయ, నివాస, కుల ధృవపత్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అయ్యేందుకు ఈ విధానం దోహద పడుతుందని ఆయన తెలిపారు. పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు. ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పరిపాలన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జాతర ఘటన పై ఆగ్రహం

- బాధ్యులను అరెస్టు చేయాలి
- పాలమాకుల యువకుల డిమాండ్
- బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

నంగునూరు, ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక):



నాగర్ కర్నూల్ మండలం పరిధిలో నిర్వహించిన కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా దైవ దర్శనానికి వెళ్లిన రజక కుటుంబానికి చెందిన చంద్రకళ కుటుంబంపై దాడిలో పసిపాప మృతి చెందిన ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు యువకులు డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మంగళవారం యువజన సంఘం ఆధ్వర్యంలో చిన్నారికి నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని వీధుల గుండా పాలమాకుల బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ర్యాలీలో పాల్గొన్నవారు నినాదాలు చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఈ ఘటనకు కారణమైన జాతర నిర్వాహకుడు తుకారాం రెడ్డి సహా బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన పై వెంటనే కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేయాలని కోరారు. చిన్నారి మృతికి కారణమైన వారందరినీ చట్టపరంగా శిక్షించాలని స్పష్టం చేశారు. మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చంద్రకళ కుటుంబంపై దాడి చేయడం అమానుషమని, సామాజికంగా అసహ్యకరమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల గ్రామ యువత, రజక సంఘం నాయకులు బసవరాజు రాములు, బసవరాజు స్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఏటి ఆంజనేయులు, ఎండి యాకూబ్, సుండు నర్సింలు, అజయ్, దర్శనం అమరేందర్, సంపంగి కుమార్, భోగి సాగర్, చుంచు చంద్రశేఖర్, నెల్లుట్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మెర జాతరలో కుల రక్కసికి బలి అయినా రెండు నెలలు చిన్నారి కి న్యాయం జరగాలి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)24/02/26



చాకలి ఐలమ్మ యువజన సంఘం అయిజ ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో కులరక్కసికి బలైన రెండు నెలల చిన్నారి కుమ్మెర జాతరలో నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఘోరమైన సంఘటనను వ్యతిరేకిస్తూ మద్దతుగా కుల సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు అదేవిధంగా అఖిలపక్ష కమిటీ వారు పాల్గొని నిరసన తెలపడం జరిగింది. ఈ నిరసన లో భాగంగా వివిధ నాయకులు మాట్లాడుతూ మానవత్వాన్ని బతికిద్దాం మతాన్ని చంపేద్దాం అనే నిదానంతో ముందుకు వెళ్దామని చెప్పడం జరిగింది. అలాగే కొందరు నాయకులు అంటరానితనంతో కొన్ని కులాలని గుడికి దూరం చేసిన ఈ అగ్రకుల పెత్తందారుల వ్యవస్థ నాయకులు మిగతా కులాలను కూడా గుడికి దూరంగా చేసే కుట్రలో భాగంగా పనిచేస్తున్నారని అలాంటివారిని ఈ భారత రాజ్యాంగ వ్యవస్థలో కచ్చితంగా అడ్డుకోవాల్సిందే అని చెప్పడం జరిగింది. ఈ చిన్నారి హత్యలు భాగస్తులైనటువంటి ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠిన శిక్ష విధించేదాకా ఈ పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు, నాగర్ దొడ్డి వెంకట రాములు, రెడ్ క్రాస్ తహీర్, రంగు మద్దిలేటి, బి ఆర్ ఎస్ తుపత్రాల వీరేష్, బి ఎస్.పి రాజారత్నం, కురువ పల్లయ్య, చాకలి ఐలమ్మ యువజన సంఘం నాయకులు డాన్స్ మాస్టర్ వీరేశు,అలాగే రామాంజనేయులు, పులికల్ నర్సిములు, హోటల్ అంజి, తిమ్మప్ప వెల్డింగ్, వీరేష్ ఈనాడు వీరేష్, ఉద్యోగ సంఘ నాయకులు లోకరాజు , అశోక్ చాకలి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు మెప్మా ఆధ్వర్యంలో ఘన సన్మానం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.
- చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్.



హుజురాబాద్, ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక

జమ్మికుంట పట్టణ పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ లను మెప్మా సిబ్బంది, ఆర్పీలు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ.. “ఇల్లాలే ఇంటికి దీపం“ అన్న సామెతను గుర్తు చేస్తూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.కుటుంబ బాధ్యతలతో పాటు, జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మెప్మా ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి టీఎంసీ మల్లీశ్వరి,సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు దేవేంద్ర, విజయ, సరళతో పాటు పట్టణంలోని పలువురు మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.


## శంషాబాద్ పరిధిలో లేడీ టైలర్ అదృశ్యం.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 24 తెలంగాణ పత్రిక.



ఇంట్లో కుటుంబంలో కలిసి భోజనం చేసిన తర్వాత నిద్రిస్తున్న సమయంలో తెల్లవారు జామున 4 గంటలకు కుటుంబీకులు లేచి చూడగా నందిని ఇంట్లో కనిపించక పోవడంతో పోలీసులను ఆశ్రయించి నట్లు తెలిపారు. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఘన్సీ మియా గూడ గ్రామానికి చెందిన జిల్లా నందిని టైలరింగ్ చేసేది. మంగళవారం నాడు తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఇంట్లో నందిని లేకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. మదనపల్లి పాత తండా గ్రామస్థుడైన నానితో నందిని ఫోన్ మాట్లాడగా కుటుంబీకులు మందలించినట్లు తెలిపారు. తిరిగి నానితో మాట్లాడానని నందిని తెలిపినట్లు ఆ తర్వాత నందిని తప్పిపోవడంతో నాని పైనే అనుమానం వ్యక్తపరుస్తూ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పెబ్బేర్ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష దరఖాస్తులు ప్రారంభం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 24:

తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేర్‌లో ఆరవ తరగతిలో 100 సీట్లకు, అలాగే ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న తరగతి బోనఫైడ్, కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో కలిసి మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు రూ.125, ఓసి విద్యార్థులకు రూ.200 ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులకు చివరి తేది ఫిబ్రవరి 28 కాగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19, 2026న నిర్వహించబడుతుంది. ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ నుంచి 10వ తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష ప్రచారంలో భాగంగా రాంపూర్ ప్రాథమిక పాఠశాల, తోమాలపల్లి ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి వసతులతో కూడిన మోడల్ స్కూల్‌లో ప్రతి విద్యార్థి చేరాలని కోరారు. అటల్ థింకరింగ్ ల్యాబ్, డిజిటల్ బోధన, టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం, లైబ్రరీ వంటి వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# అర్ధరాత్రి మొబైల్ షాప్‌లో అగ్నిప్రమాదం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 24:



పట్టణ కేంద్రంలో ఉన్న ఎయిర్‌టెల్ మహేష్ మొబైల్ షాప్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం మేరకు రాత్రి సుమారు 1 గంట సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. మొబైల్ షాప్ కావడంతో పెద్ద ఎత్తున నష్టం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే మొత్తం నష్టం ఎంత జరిగిందనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వం పై ఆశా వర్కర్ల కన్నెర్ర..

- ముందస్తు అరెస్టు పై రోడ్డు పై నిరసన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో మంగళవారం రోజున ఆశా వర్కర్లు నిన్నటి రోజున పోలీసులు ముందస్తు అరెస్టు ను నిరసిస్తూ సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి గంభీరావుపేట ప్రధాన కూడలి వద్ద ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ సోమవారం రోజున హైదరాబాదు లోని కమీషనరేట్ వద్ద తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలపడానికి శాంతియుత వెళ్తున్న తమని ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని మండిపడ్డారు అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని పెండింగ్ లో ఉన్న ఫిక్స్ వేతనం రెండు నెలల జీతం ఆన్లైన్ టార్గెట్ ను ఏఎన్ సి పిఎంసి రద్దు చేయాలని ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జ్యోతి విజయ రేణుక శ్యామల వసుధ పద్మ కరుణ స్వరూప రేణుక రాణి అరుణ లత దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల పట్ల దాతృత్వం చాటుకున్న మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఫిబ్రవరి

మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం స్టేడియం వద్ద క్రికెట్ ప్రాక్టీస్ నెట్ నందు దురదృష్టవశాత్తు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను ఉదయం వాకింగ్ లో భాగంగా అటుగా నడిచి వెళ్తున్న డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్, ఎండి కాజా సలావిద్దీన్, ఏపీఆర్ఓ బాబు, గమనించడం జరిగింది .వెంటనే స్పందించిన డి పి ఆర్ ఓ చలించిన హృదయంతో మానవీయ కోణంలో వెంటనే దానిని రక్షించి మెదక్ పశువర్ధక డాక్టర్ గారు వద్దకు తీసుకువెళ్లగా చికిత్స అందించడం జరిగింది. ప్రస్తుతం అది కోలుకున్నది. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ పశుపక్షాదులు మూగజీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వేసవి తాపాన్ని తట్టుకోలేక తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల వద్ద కుళాయిలు గోలే లు వద్దకు జంతువులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు వాటికి ఎటువంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. మూగ జీవాలు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణాకటాక్షాలు మనకు సిద్ధిస్తాయని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రతి ఒక్కరు మూగజీవాలను పరిరక్షించాలని చెప్పారు.


# షార్ట్ సర్క్యూట్‌తో మొబైల్ షాప్ దగ్ధం పరామర్శించిన మాజీ మంత్రి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 24:



పెబ్బేరు పట్టణంలో మహేష్ మొబైల్స్‌లో నిన్న రాత్రి సుమారు రాత్రి 11:00 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు చెలరేగిన మంటల్లో మొబైల్ షాప్ పూర్తిగా దగ్ధమై, తీవ్ర ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (ఎస్ ఎన్ ఆర్) ఘటనాస్థలికి చేరుకుని బాధితుడు మహేష్‌ను పరామర్శించారు.ధైర్యం చెప్పి, కాలిపోయిన దుకాణాన్ని పరిశీలించారు. జరిగిన నష్టంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్ మన్యం సౌజన్య, తెరాస ముఖ్య నాయకులు వెంకటేష్, రాజశేఖర్, విశ్వరూపం, సాయి గోపి, సహదేవుడు, శేఖర్ గౌడ్, విరాబోజ వడ్డె రమేష్, మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించబోయే 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం నిర్మాణంకు భూమి పూజ





- రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి గోదాం ఉపయోగపడుతుంది.
- మార్కెట్ ధరలు మెరుగుపరచడానికి మరియు వ్యవసాయ ఉత్పత్తులను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ గోదాం ఎంతో ఉపయోగపడుతుంది.
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక (ప్రతినిధి) ఫిబ్రవరి-24

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం నిర్మాణ పనులకు భూమి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ శాసన సభ్యులు మరియు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్య నారాయణ, అలాగే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు గారు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డా.కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ గోదాం నిర్మాణం ప్రాంతీయ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుంది. రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి,మార్కెట్ ధరలు మెరుగుపరచడానికి మరియు వ్యవసాయ ఉత్పత్తులను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ గోదాం ఎంతో ఉపయోగపడుతుంది. 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో, ఇది స్థానిక రైతులకు పెద్ద మొత్తంలో నిల్వ సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది.ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి విధానాలకు అనుగుణంగా రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీకార్యకర్తలు, రైతులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా లో పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ ఐ పాసవిధానం ప్రకారం పారదర్శకతతో ,వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు

సంగారెడ్డి ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీటీఎస్ ఐపాస్ & సిఎస్ఆర్ నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ. ఐపాసవిధానం ప్రకారం పారదర్శకత, వేగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను ఒకే వేదికపై అందించే విధానాన్ని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లుకు తావుకుండా అధికారులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా కలెక్టర్ విస్తృతంగా సూచనలు చేశారు. విద్య, ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమం వంటి అత్యవసర రంగాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ప్రతిపాదించిన అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్ కిట్ల సరఫరా, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్ అభివృద్ధి , విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు, మోడల్ స్కూల్స్‌సైన్స్ ల్యాబ్‌ల అభివృద్ధి, వాటర్ ప్లాంట్లు , టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ డెబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వేత్తల సహకారంతో సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు, సిపిఒ బాలశౌరి, జిఎం డిఐసి తుల్జారాం నాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, ఇడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డిలో విద్యాసంస్థల ఏర్పాటు పై దృష్టి పెట్టండి

- విద్యాసంస్థల ఆస్తులను కాపాడండి
- కామారెడ్డి విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

కామారెడ్డి ,ఫిబ్రవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డిప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాల్లో విద్యాసంస్థల ఏర్పాటుకు నాయకులు కృషి చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం స్థానిక పట్టిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తులపై ఆరోపణలు మానుకుని కళాశాల స్థలాల్లో విద్యాసంస్థల ఏర్పాటుకు నాయకులు కృషి చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

రాజకీయ నాయకులు కృషి చేయాలి

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం రాజకీయ నాయకులు కృషి చేయాలన్నారు. కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్గా మార్చేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. అరోరా ఇంజినీరింగ్ కళాశాల, సరస్వతి శిశు మందిర్ పాఠశాల, కర్షక్ బీఈడీ కళాశాలకు నాడు స్థలాలను ఎలా కేటాయించారని ప్రశ్నించారు. అలాగే అక్రమంగా స్థలాలను కబ్జా చేసుకుని కట్టడాలు చేసినా ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు. అరోరా కళాశాల, సరస్వతి శిశు మందిర్, కర్షక్ బీఈడీ కళాశాలల భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ విద్యాసంస్థలను స్థాపించాలని డిమాండ్ చేశారు. కళాశాల ఆస్తుల విషయంలో రాజకీయాలు చేసే అర్హత ఎవరికీ లేదన్నారు. కళాశాల ఆస్తులను కాపాడింది విద్యార్థి సంఘాలే కళాశాల ఆస్తులను కాపాడడం కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడింది విద్యార్థి సంఘాలు మాత్రమేనని నాయకులు పేర్కొన్నారు.

# రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం

- రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజల పై కక్ష కట్టారు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు
- బీజేపీ తోనే తెలంగాణ అధివృద్ధి సాధ్యం
- ఆర్మూర్ ఎమ్మెల్యేరాకేష్ రెడ్డి

కామారెడ్డి ,ఫిబ్రవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి కి ప్రయత్నించిన నేపథ్యంలో గత మూడు రోజులు గృహనిర్బంధంలో ఉన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి మద్దతుగా ఆర్మూర్ శాసన సభ్యులు రాకేష్ రెడ్డి బుధవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాంపు కార్యాలయంపై దాడులు అన్యాయం, అక్రమం అని ఖండించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం షబ్బీర్ అలీ నీ అద్దం పెట్టుకొని ప్రోటోకాల్ పాటించడం లేదు ఇకపై యుద్ధమే ఉంటుంది. అది రామునికి రాక్షసులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. రేవంత్ రెడ్డి నీ ఓడించినందుకే కామారెడ్డి ప్రజలపై కక్ష కట్టారనీ అన్నారు. కొడంగల్ కి నిధులు తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి కామారెడ్డి కి గొడవలు తెస్తున్నారని అన్నారు. బీజేపీ తోనే తెలంగాణ అధివృద్ధి సాధ్యం అని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయమే గెలుస్తుందని జోస్యం చెప్పారు.

# లారీ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి

కోదాడ : ఫిబ్రవరి 24 (తెలంగాణ పత్రిక)

లారీ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల గెలుపొందిన ఐదుగురు కౌన్సిలర్ల ను గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.లారీ యూనియన్ నాయకుల అభ్యర్థనలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, వాహనదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. "లారీ డ్రైవర్లు, యజమానులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత మా పై ఉంది" అని పేర్కొన్నారు.



గ్రీన్ టాక్స్ తుక్కు టాక్స్ పై ఆవేదన

యూనియన్ నాయకులు మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు ఎఫ్‌సీ (ఫిట్‌నెస్ సర్టిఫికెట్) కోసం గ్రీన్ టాక్స్, తుక్కు టాక్స్ పేరుతో రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. అయితే పక్క రాష్ట్రాల్లో ఇదే టాక్స్ రూ.1,000 వరకే పరిమితమైందని చెప్పారు. ఈ భారీ వ్యత్యాసం వాహనదారుల పై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని సంబంధిత శాఖలతో చర్చించి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సింగిల్ పర్మిట్‌కు డిమాండ్ అలాగే లారీ యజమానులకు సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. పలు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమల్లో ఉండగా, ఇక్కడ మాత్రం అనేక అనుమతులు తీసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీని వల్ల సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని వివరించారు.ఐక్యతతో ముందుకు సాగాలిలారీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ఐదుగురు కౌన్సిలర్లను ఎమ్మెల్యే అభినందిస్తూ, యూనియన్ ఐక్యతతో పనిచేస్తే సమస్యల పరిష్కారం సులభమవుతుందని సూచించారు. యూనియన్ సమన్వయంతో ముందుకు వెళితే స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు 22వ వార్డు కౌన్సిలర్ తూణం కృష్ణ, ప్రధాన కార్యదర్శి 17వ వార్డు కౌన్సిలర్ యలమందల నరసయ్య, వెంకట నారాయణ, రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, గుండపనేని నాగేశ్వరావు, కనగాల నాగేశ్వరరావు, పెద్ది చంద్రమౌళి, కోటయ్య, జానీ బాబా, తోట శీను, దొంగరి శ్రీనివాస్, నరసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ సంత స్థలం పేరిట భారీ అవినీతి కుట్ర

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపణలు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 24:

పెబ్బేర్ పట్టణంలోని సంత స్థలం వ్యవహారంపై భారీ అవినీతి, దోపిడికి కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సంత స్థలం ప్రభుత్వానిదే అయితే ఇచ్చిన మాట ప్రకారం బోర్డు పెట్టి స్వాధీనం చేసుకోవాలని, భూసేకరణ పేరిట నాటకాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా సర్వే నంబర్ 392కు సంబంధించిన భూ వివాదం భూ యజమానులు దేవాదాయ శాఖ మధ్య న్యాయస్థానంలో కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసులో 2003, 2007, 2022 సంవత్సరాల్లో వరుసగా భూ యజమానులకు అనుకూలంగా తీర్పులు వచ్చాయని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో 30 ఎకరాల 19 గుంటల భూమి మొత్తం ప్రభుత్వానిదేనని ప్రకటించి, ఒక్క నెలలో సంత స్థలం ప్రభుత్వపరం చేస్తామని చెప్పిన నాయకులు మూడు సంవత్సరాలు గడిచినా మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇప్పుడు భూసేకరణ పేరిట భారీ దోపిడికి తెరలేపారని ఆరోపించారు. పెబ్బేర్ ప్రజలు, వ్యాపారుల ప్రయోజనాల కోసం భూ యజమానులతో మాట్లాడి సంత కోసం 16 ఎకరాలు ఇవ్వడానికి ఒప్పించి, ప్రత్యామ్నాయంగా వ్యవసాయ భూమి ఇస్తామని అంగీకార పత్రం (గిఫ్ట్ డీడ్) తీసుకున్నామని తెలిపారు. అయితే ఎన్నికల సమయంలో రాజకీయ ప్రత్యర్థులు తాను కబ్జా చేశానని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇటీవల న్యాయస్థానం 30 ఎకరాల 19 గుంటల భూమి యజమానుల దేనని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రగల్భాలు పలికిన నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. భూసేకరణ పేరిట వేల కోట్ల దోపిడికి కుట్ర జరుగుతోందని, జిల్లా సరిహద్దులు దాటి విలువైన భూమి ఇవ్వాలనే పేరుతో అనైతిక ఒప్పందాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం ఉందని పేర్కొన్నారు. అకారణంగా తనపై దుష్ప్రచారం చేసిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనం రాములు, దిలీప్ రెడ్డి, కర్రెస్వామి, కౌన్సిలర్లు సౌజన్య మన్యం, పెద్దింటి వెంకటేష్, ఎం. రాజశేఖర్, విశ్వరూపం, ఎద్దుల సాయి, గోపి, సహదేవుడు, శేఖర్ గౌడ్, వడ్డే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

- బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలి
- పిఆర్సి పరిధిలోకి పంచాయతీ సిబ్బందిని గుర్తించాలి
- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్
- సిఐటియు జనగామ జిల్లా కార్యదర్శి బస్వ రామచంద్రం

దేవరుప్పుల, ఫిబ్రవరి 24: (తెలంగాణ పత్రిక):

గ్రామ పంచాయతీ సిబ్బంది మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం దేవ రుప్పుల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన సూపరింటెంట్ పుష్పలత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్ల నిర్వహణ డంపింగ్ యార్డ్ నిర్వహణ స్మశాన వాటిక తదితర అనేక పనులలో నిత్యం సేవ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి ప్రతినెలా వేతనాలు చెల్లించడం లేదని పంచాయతీ కార్మికులు చాలా దుర్భరస్థితి అనుభవిస్తున్నారన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం ఉండడం వలన రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయారని ఉద్యోగ భద్రత కోల్పోయారని ఆదివారం పండుగ సెలవులు లేని దుస్థితి ఉందన్నారు. ప్రజలకు నిత్యం సేవలు చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల బకాయి వేతనాలు రిలీజ్ చేసి వెంటనే చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని 51 జీవోను సవరించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. గత పిఆర్సి లో పంచాయతీ కార్మికులను తీసుకోకపోవడం వలన అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో పి ఆర్ సి లో పంచాయతీ ఉద్యోగ కార్మికులను తీసుకొని వేతనాలను పెంచాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని కనీస వేతనాలు 26,000 రూపాయలగానిర్ణయించాలన్నారు. పిఎఫ్ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని పంచాయతీ సిబ్బంది అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. ఘన సంస్కారాలకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని వారిని వెంటనే నమోదు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు కార్యదర్శులు పంచాయతీ సిబ్బందిపై వేధింపులు తొలగింపులు ఆపాలని కోరారు. పంచాయతీ సిబ్బంది సమస్యల పై పోరాటాలను ఉదృతం చేస్తానని పిలుపునిచ్చారు. 25న నేడు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పోరండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటిక స్నానపు గదులను అందుబాటులోకి తెచ్చిన పంచాయతీ పాలకవర్గం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కాకుల గుట్ట వద్ద స్మశాన వాటికకు సంబంధించిన స్నానపు గదులు గత కొన్ని ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నందున మంగళవారం రోజున వాటిని వినియోగములకు తెచ్చుకునేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం పూర్తిగా చదును చేసి పిచ్చి చెట్లు తొలగించి అందుబాటులోకి తీసుకొచ్చారు ఇట్టి కార్యక్రమం నిర్వహించి నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ వార్డ్ సభ్యులు గ్యార దేవరాజు ఏగదండి అర్జున్ నాయకులు ఇరిగి సందీప్ పిట్ల శ్రీధర్ బండరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో మైనార్టీ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

- తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ



కామారెడ్డి, ఫిబ్రవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా లో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ను గురించి మంగళవారం సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా అక్కడ శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పిన జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ పనితీరును ప్రశంసిస్తూ మైనార్టీ కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ను అభినందించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో చట్టం, శాంతి భద్రతల ను కాపాడేందుకు పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించిన విధానం అభినందనీయం అని తెలిపారు. ప్రజల్లో నమ్మకం కల్పిస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకున్నందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ జయరాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బషీర్, ఆర్ఎల్సీ, విజిలెన్స్ అధికారులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో మైనార్టీ పథకాల అమలు ప్రకటనలకే పరిమితమా?

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 24(తెలంగాణ పత్రిక )



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, మైనార్టీల కోసం ప్రకటించిన పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మైనార్టీ యువకులు, నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ప్రధాన సమస్యలు మరియు పథకాల పరిస్థితి: రాజీవ్ యువ వికాస్ పథకం: ఈ పథకం కింద ఆర్థిక సాయం కోసం లక్షలాది మంది యువకులు దరఖాస్తు చేసుకున్నారు కానీ ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు ఫకీర్, దూదేకుల ఆర్థిక సాయం: బడుగు బలహీన వర్గాలైన ఫకీర్లు దూదేకుల సామాజిక వర్గాలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం మరో కొత్త పథకాన్ని తెచ్చింది. ఇది కూడా కేవలం కాగితాలకే పరిమిత మైంది. మైనార్టీలకు స్కూటీల పథకం: పాత పథకాలు అమలు చేయకుండానే ఇప్పుడు మైనార్టీ మహిళలకు స్కూటీలు ఇస్తామంటూ ప్రభుత్వం కొత్తగా దరఖాస్తులు కోరుతోంది. సామాన్యులపై ఆర్థిక భారం: పథకం వస్తుందనే ఆశతో సామాన్యులు మీ-సేవ ఆన్‌లైన్ సెంటర్లు మరియు జిరాక్స్ షాపుల చుట్టూ తిరుగుతూ వందల రూపాయలు ఖర్చు చేస్తున్నారు ఇది కేవలం ఆయా సెంటర్ల సంపాదన పెంచడానికి తప్ప లబ్ధిదారులకు పైసా ప్రయోజనం చేకూరడం లేదు ప్రజాభిప్రాయం ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ కొత్త పథకాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి దరఖాస్తులు తీసుకోవడం కాకుండా అర్హులైన వారికి వెంటనే నిధులు మంజూరు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 24

మంగళవారం రోజున తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీ పిఓఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైనమిక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా, వైభవంగా విజయవంతంగా నిర్వహించ బడినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఠాకూర్ రాథోడ్ (డి ఎం& హెచ్ ఓ), అలాగే అతిథిగా హాజరైన డాక్టర్ తేజశ్రీ ( డి ఐ ఓ) చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరగడం జిల్లా కమిటీకి విశేష గౌరవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ & జిల్లా చీఫ్ అడ్వైజర్ ఎల్. రాంచందర్ మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షులు ఎ. వేణు మాధవ్, జిల్లా కార్యదర్శి సౌమ్య శారోన్ , కోశాధికారి బి. లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మురళి మోహన్ , ఉపాధ్యక్షులు శశికళ, పబ్లిసిటీ సెక్రటరీలు ఎ. అజయ్ కుమార్ ఎ.శ్రీలక్ష్మి, జాయింట్ సెక్రటరీ జి.పద్మ జిల్లా కమిటీ సభ్యుల సమన్వయం తో ఈ కార్యక్రమం అత్యంత క్రమబద్ధంగా నిర్వహించ బడినది.

## రజకుల పై దాడి చేసిన వారి పై చర్య తీసుకోవాలి



దేవరుప్పుల, ఫిబ్రవరి 24, (తెలంగాణ పత్రిక):

రజకుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రజక సంఘం మండలాధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రేఖ సంఘం ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులపై దాడులు పెరిగిపోతున్నాయని, తాజాగా నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొందరు రజక కులస్తులను కించపర చారన్నారు. అంతేకాకుండా రెండు నెలల పసికందును బలి తీసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన నిందితులను తక్షణమే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకులాల మని అహంకారంతో విర్రవీగి పోయి రెండు నెలలు చిన్నారిని తన్నడం దారుణమైన చర్య అన్నారు. పోలీసులు వెంటనే నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రజకులమంతా ఏకమై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజక ప్రతినిధులు సింగారపు రమేష్, రెడ్డిరాజుల నారాయణ, సోమయ్య, యాదగిరి, సత్తయ్య, రమేష్, యాకయ్య, నర్సయ్య చంద్రశేఖర్, కిష్టయ్య, అశోక్, రామలక్ష్మి, సరోజ, భోనగిరి శ్రీను, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారణమైన అగ్రకులోన్మాదులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**– శ్రీశైలం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):





మహబూబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే జరిగిన, ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకు నేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి (రజక) కుటుంబంపై ఆధిపత్య రెడ్డి కుల దౌర్జన్యం ప్రదర్శించి, ఐదు నెలల పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు ఇడంపాక శ్రీశైలం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను కేవలం ఒక కుటుంబం పై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవం పై, దళిత, బీసీ సమాజం పై, మానవ హక్కుల పై జరిగిన దాడిగా చూడాలని వారు అన్నారు. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులు ఉద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఇతర అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలం తో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే ఐదు నెలల పసికందును హత్య చేయడం మానవత్వానికకే మచ్చ, అత్యంత క్రూరత్వం ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించు కుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తు న్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల,సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయి. మహిళల పై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కుల నిర్మూలనకు పోరాడాలని,బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మకు బోనాలు

**– శివసత్తుల పూనకాలు పోతరాజుల విన్యాసాలు**

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి24:(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రం పాపన్నపేటలో ఎల్లమ్మకు గౌడ సంఘం సభ్యులు మంగళ వారం బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. యువకులు, పోత రాజులు డీజే చప్పుల మధ్య నృత్యం చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ జోరుగా బిఆర్ఎస్ పార్టీలో రాజీనామాల పర్వం

**– బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్యం సుధాకర్ గౌడ్‌తో సహా 40 కుటుంబాల సభ్యుల మూకుమ్మడిగా రాజీనామాలు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముత్యం సుధాకర్ గౌడ్ తో సహా 40 కుటుంబాల సభ్యులు మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే గత మూడు నెలల క్రితం జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో, బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిని వరిలోనికి దింపడానికి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్యం సుధాకర్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నిర్ణయం తీసుకోగా, అట్టి నిర్ణయానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీని విచ్ఛిన్నం చేయాలనే దుర్దేశంతో , అయోధ్యాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గుగులోతు తులసిరామ్ నాయక్ తమ ఆర్థిక, భూ లావాదేవీల స్వలాభం కోసం, అధికార కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై, మద్దతు తెలపడంతో, ఒక వార్డు మెంబర్ల వరకే బిఆర్ ఎస్ పార్టీ పరిమితమైంది. స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిని వారిలో నిలిపినట్లైతే , సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులను సైతం కైవసం చేసుకునే అవకాశం ఉన్నా?. తమ స్వంత ఆర్థిక, భూ లావాదేవీల కోసం బిఆర్ఎస్ పార్టీని విచ్చన్నం చేశారు. ఫిబ్రవరి 14 తారీకు తదానంతరం స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని విచ్ఛిన్నం చేసిన వ్యక్తులు, శక్తులు ఏకమై, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, రహస్యంగా గ్రామ పార్టీ ఎన్నిక జరిపి, గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని సహకారంతో ప్రకటించే విధంగా కుయుక్తులకు రూపకల్పన చేసి, కుట్రపూరితంగా కమిటీని ప్రకటించుకున్నారు. ఈ నేపథ్యంలో నిరూత్సాహంతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ, కార్యకర్తలు, అయోధ్యాపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు ముత్యం సుధాకర్ గౌడ్‌తో సమావేశమై, ఆ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 40 కుటుంబాల సభ్యులు రాజీనామాలు చేయాలని తీర్మానించుకొని, ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముత్యం సుధాకర్ గౌడ్, భీమగాని రామనాథం గౌడ్, అనపురపు సుధాకర్ గౌడ్, బూరుగు వెంకన్న గౌడ్, బొద్దుల ఉప్పలయ్య, బొద్దుల ఆనంద్, మొగులగాని బిక్షపతి గౌడ్, పడిగి రమేష్, పర్వతోజు భీష్మాచారి, బొద్దుల గణేష్, మియా బోయిన సాంబయ్య, వేముల రవీందర్ గౌడ్, ఆనపురపు యాకయ్య గౌడ్, బత్తుల ఉప్పలయ్య బత్తుల ఐలయ్య బత్తుల లక్ష్మణ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి





**– వ్యవసాయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది**
**– అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి**
**– లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి**
**– రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేత**
**– మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 24 ఫిబ్రవరి

ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికిఅభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవెలి ఘనపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. ఒకవైపు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే డెవలప్మెంట్ పై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు తమ ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియగా చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ద్వారా డబ్బులు ఆదా చేస్తున్నట్లు తెలిపారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద మెదక్ నియోజకవర్గం లో ఇప్పటివరకు దాదాపు రూ 5కోట్లు అందజేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. యాంత్రికరణ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు అందజేశామన్నారు. ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఎడి విజయ నిర్మల హవెలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, శంకర్ గౌడ్, దాయర రవి, హాఫిజ్, నాగిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**– కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులకు సూచన**

కామారెడ్డి , ఫిబ్రవరి 24, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రోడ్డు భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైవేలపై స్పీడ్ లిమిట్ బోర్డులను స్పీడ్ గన్ పాయింట్‌కు రెండు నుంచి మూడు వందల మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రదేశాలలో కామారెడ్డి పోలీసులు 22 ప్రాంతాలలో రోడ్ సేఫ్టీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్పీడ్ తగ్గించేందుకు రేడియం లైట్లతో డ్రమ్ములు ఏర్పాటు చేయడం, రోడ్డుపైకి వచ్చిన ముళ్లపదార్థాలను తొలగించడం, స్టాపర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా 44వ జాతీయ రహదారిపై కొనసాగుతున్న అండర్‌పాస్‌లు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాల పై పోలీసు శాఖ త్వరితగతిన ఏఆర్టి నివేదికలను సేకరించి సమర్పించాలని ఆదేశించారు. అనంతరం జరిగిన నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశంలో మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా మానసిక వైద్యులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, రోడ్డు రవాణా అధికారి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి తదితర సభ్యులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. "మత్తు పదార్థాలపై యుద్ధం మత్తు పదార్థాల రహిత కామారెడ్డి" లక్ష్యంగా ప్రతి శాఖ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహాన్, అడిషనల్ ఎస్పీఆర్ అండ్ బి మోహన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో కార్యాలయం సందర్శించిన మున్సిపల్ చైర్మన్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఫిబ్రవరి 24:



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మరింత సౌకర్యవంతంగా, వేగవంతంగా సేవలు అందించే లక్ష్యంతో సింగిల్ విండో కార్యాలయాన్ని పాత భవనం నుండి త్వరలోనే నూతన భవనానికి మార్పు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం సింగిల్ విండో కార్యాలయాన్ని చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, షకీలు, భాను ప్రకాష్ రెడ్డి కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీఈఓ వెంకటయ్యతో మాట్లాడిన వారు కార్యాలయ మార్పు పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సిబ్బంది పాల్గొన్నారు.